# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | శుక్రవారం • 17-2-2023 • సంపుటి:7 • సంచిక:43 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM


మాఘమాసం, శుక్రవారం, తిథి: ద్వాదశి, ఉ.2.49 నుంచి రా.11.36 వరకు, నక్షత్రం: పూర్వాషాఢ, రా.8.28 వరకు, వర్జ్యం: ఉ.3.33-4.58 వరకు, దుర్ముహూర్తం: మ.12.07 నుంచి 12.53 వరకు, రాహుకాలం: ఉ.11.04-మ.12.30 వరకు




## 2024 కల్లా 15 కోట్ల 5జీ యూజర్లు..

నోకియా అంచనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: టెలికాం సంస్థలు భారత్‌లో క్రమంగా 5జీ సేవలు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన నగరాల్లో 5జీ నెట్వర్క్ ..మిగతా 2లో

## మూడో రోజూ బీబీసీపై ఐటీ సర్వే

50 గంటలుగా 10 మంది సిబ్బంది ఆఫీసుల్లోనే..

2






## త్రిపురలో ప్రశాంతంగా ఎన్నికలు..

81.1 శాతం పోలింగ్

అగర్తల, ఫిబ్రవరి 16: ఈశాన్య రాష్ట్రం త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. చెదురుమొదురు ఘటనలు మినహా పోలింగ్ సజావుగా సాగిందని ముఖ్య ఎన్నికల అధికారి కిరణ్ కుమార్ దినకర్‌రావు వెల్లడించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ నిర్వహించగా 81.1 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. పలు ప్రాంతాల్లో ఈవీఎంలు మొరాయించాయని.. వెంటనే వాటిని మార్చేసినట్లు స్పష్టం చేశారు. దీనికి ..మిగతా 2లో

# అప్పుల్లో ముంచేశారు..!



రాష్ట్రంపై 10 లక్షల కోట్ల రుణభారం

వైసీపీ ఓటమి ఖాయం..!

రాబోయే రోజుల్లో అసలు బటన్ జనం నొక్కుతారు

ఎన్నికల్లో ఓడిపోతే జగన్ ఏ జైలుకు పోతాడో తెలియదు

ప్రజలు కష్టాల్లో ఉంటే సీఎం ఎంజాయ్ చేస్తున్నాడు

ఇది ముమ్మాటికీ సైకో లక్షణం

వైసీపీ అంటే బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లు గుర్తొస్తాయి

రూ.2వేల నోట్లన్నీ తాడేపల్లి ప్యాలెస్‌కే

ప్రజలకు అండగా నిలిచే పార్టీ టీడీపీ

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

కాకినాడ, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అధికార యంత్రాంగం, రౌడీలను ఉపయోగించి ప్రజల అభిప్రాయాలను జగన్ మార్చాలనుకుంటున్నాడని, ఎన్ని చేసినా 1000 శాతం జగన్ ఇంటికి పోవడం ఖాయమని స్పష్టం ..మిగతా 2లో

కుటుంబ సాధికార సారథులు 2

# నీటి భద్రత ఆందోళనకర అంశం

దేశానికి అదో పెద్ద సవాల్..

సమష్టి బాధ్యతతో కాపాడుకోవాలి

నీటి సంరక్షణ విలువల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి

నీరు ఉంటేనే.. రేపు అనేది ఉంటుంది

ప్రధాని నరేంద్ర మోదీ

'జల్ జన్ అభియాన్' జాతీయ స్థాయి క్యాంపెయిన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని



జైపూర్, ఫిబ్రవరి 16: దేశానికి నీటి భద్రత అనేది తీవ్ర ఆందోళనకర అంశమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సహజ వనరుల్ని కాపాడుకొనేందుకు సమష్టి బాధ్యతతో కృషిచేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. రాజస్థాన్‌లోని శిరోహి జిల్లాలో బ్రహ్మకుమారీలు, కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సంయుక్తగా చేపట్టిన 'జల్ జన్ అభియాన్' జాతీయ స్థాయి క్యాంపెయిన్‌ను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూగర్భ జలవనరులు క్షీణిస్తుండటం దేశానికి అతి పెద్ద సవాల్‌గా పేర్కొన్న మోదీ.. నీటి సంరక్షణ విలువల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. నీటి కాలుష్య సమస్యను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నీటి కొరత అనేది భవిష్యత్‌ను సంక్షోభంలోకి నెడుతుందన్న ఆందోళనల నేపథ్యంలో ..మిగతా 2లో



## 10 కి.మీ.ల ప్రయాణానికి అరగంట

బెంగళూరులో అత్యంత నెమ్మదిగా ప్రయాణం

ప్రపంచ నగరాల్లో రెండో స్థానం

బెంగళూరు, ఫిబ్రవరి 16: భారత్ కొన్నేళ్లుగా పలు రంగాల్లో శరవేగంగా పురోగతి సాధిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో మెట్రో నగరాలకు జనాభా తాకిడి పెరుగుతోంది. దీంతో పలు నగరాల్లో ప్రజారవాణా వ్యవస్థ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో భారత్‌లో ట్రాఫిక్ సమస్య ప్రస్తావనకు రాగానే మొదట బెంగళూరు పేరు వినిపిస్తుంది! అత్యంత నెమ్మదిగా ..మిగతా 2లో

# సీఎంను కలిసిన చాగంటి

గోశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని ప్రశంసలు



అమరావతి, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో చాగంటి కోటేశ్వరరావు పేరు వినని వారుండరు. ఆధ్యాత్మిక ప్రసంగాలతో సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న విశిష్ట వ్యక్తి చాగంటి కోటేశ్వరరావు. ఏ టీవీలో చూసినా, సామాజిక మాధ్యమాల్లో ఆయన అందరికీ చిరపరిచితం. ఉదయాన్నే ఆయన అందరినీ నిద్రలేపేస్తుంటారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ను కలిశారు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు. చాగంటి కోటేశ్వరరావు ఇటీవలే టీటీడీ ధార్మిక సలహాదారుగా నియమితులైన సంగతి తెలిసిందే. చాగంటిని ఘనంగా సత్కరించి వేంకటేశ్వరస్వామి వారి ప్రతిమ అందజేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిశారు శాంతా బయోటెక్నిక్స్ లిమిటెడ్ ఫౌండర్, ఎండీ డాక్టర్ కే.ఐ. వరప్రసాద్ రెడ్డి. ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం సీఎం నివాసం వద్ద ..మిగతా 2లో

# ఇది పాషాణ ప్రభుత్వం

అంబులెన్స్ అడిగితే దిక్కులేదు..

రాజధాని అభివృద్ధి చేస్తారట

గిరిజన దంపతులకు క్షమాపణ చెప్పాలి

జనసేన అధినేత పవన్‌కల్యాణ్

వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం



అమరావతి, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు జనసేనాని పవన్ కళ్యాణ్. చనిపోయిన బిడ్డను తరలించేందుకు అంబులెన్స్ అడిగితే ఇవ్వని పాషాణ ప్రభుత్వం అని విమర్శించారు. ఆసుపత్రులు మెరుగుపరచరు గానీ రాజధానిగా అభివృద్ధి చేసేస్తారట. బిడ్డ మృతదేహంతో 120కి.మీ. మోటార్ సైకిల్ మీద వెళ్ళిన ఆ గిరిజన దంపతులకు వైసీపీ సీఎం క్షమాపణలు ..మిగతా 2లో



## రష్యాకు పట్టిన గతే చైనాకు..

ఘాటు వ్యాఖ్యలు చేసిన నిక్కీ హేలీ..

న్యూయార్క్, ఫిబ్రవరి 16: వచ్చే అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ల తరుపున భారతీయ సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీ బరిలో నిలవనున్నారు. చెప్పకనే చెబుతూ.. ఆమె అప్పుడే అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రచారం ప్రారంభించినట్లయింది. ఇదిలా ఉంటే ఇటీవల అమెరికా, చైనాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆమె చైనాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కమ్యూనిస్ట్ చైనా చరిత్ర బూడిద కుప్పగా ముగుస్తుందంటూ విమర్శించారు. పూర్వపు సోవియట్ యూనియన్ లాగే ..మిగతా 2లో




# సునీల్ యాదవ్‌కు బెయిల్ ఇవ్వొద్దు..

హైకోర్టులో వివేకా సతీమణి ఇంప్లీడ్ పిటిషన్

2 వివరాలు 2

# బీజేపీకి కన్నా గుడ్‌బై



పార్టీలో సముచిత స్థానం లేదు

సోము వీర్రాజు ప్రవర్తన నచ్చకే రాజీనామా అని వెల్లడి

రాజకీయ దురుద్దేశంతోనే కన్నా వ్యాఖ్యలు

బీజేపీ ఎంపీ జీవీఎల్ ఆగ్రహం



## పోలవరం ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలి?

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

నెల్లూరు, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): జనం పాలిట వరం పోలవరం.. ఈ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. నెల్లూరు జిల్లాలోని సోమశిల జలాశయాన్ని పరిశీలించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రాష్ట్ర ఇరిగేషన్ ప్రాజెక్టులు, జాతీయ ప్రాజెక్టు పోలవరం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది.. ..మిగతా 2లో

### మంచిమాట

మనకెప్పుడూ తగినంత కాలం ఉండనే ఉంటుంది. కానీ దానిని జాగ్రత్తగా వినియోగించుకోవడమే తెలుసుకోవాలి.

శుభోదయం

# టీడీపీకి మరో షాక్..

సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలోకి జయమంగళ

అమరావతి, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): టీడీపీకి మరో షాక్ తగలింది. టీడీపీ సీనియర్ నేత, కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ పార్టీకి గుడ్‌బై చెప్పారు. అనంతరం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్సీపీలో చేరారు.. ..మిగతా 2లో



## అప్పర్ భద్ర ప్రాజెక్టు సీమకు మరణశాసనం

బీజేపీ నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

కర్నూలు, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): రాయలసీమలో అప్పర్ భద్ర ప్రాజెక్టు చిచ్చు రేపుతోంది. అప్పర్ భద్ర ప్రాజెక్టు రాయలసీమకు మరణ శాసనం లాంటిది అన్నారు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి. నంద్యాలలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి పంగనామాలు కాదు రాయలసీమ అభివృద్ధి చెందాలన్నారు ..మిగతా 2లో



2



## మూడు రాజధానులే మా ప్రభుత్వ విధానం

మంత్రి బొత్స సత్యానారాయణ

## మూడోరోజూ బీబీసీపై ఐటీ సర్వే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: 'బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్'పై ఆదాయపు పన్ను శాఖ సర్వే మూడో రోజూ కొనసాగుతోంది. పన్ను ఎగవేతకు పాల్పడుతోందన్న అనుమానంతో ఢిల్లీ, ముంబయిలోని సంస్థ కార్యాలయాల్లో ఈ సర్వే నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం నుంచి బీబీసీకి చెందిన 10 మంది ఉన్నతస్థాయి సిబ్బంది తమ ఇళ్లకు వెళ్లలేదని తెలుస్తోంది. సర్వేలో భాగంగా వారు కార్యాలయాల్లోనే ఉన్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం 11 గంటల తర్వాత ఈ సర్వే మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే దాదాపు 50 గంటలు దాటింది. కార్యాలయాల్లో పత్రాల పరిశీలన కొనసాగుతోంది. బీబీసీలోని ఆర్థిక, మరికొన్ని విభాగాల సిబ్బందితో ఐటీ అధికారులు మాట్లాడుతున్నారు. ఇతర విభాగాల వారు, పాత్రికేయులు మాత్రం మంగళవారం రాత్రే ఇళ్లకు వెళ్లిపోయేందుకు అనుమతించారు. ఇదిలా ఉంటే.. భారతదేశంలోని వీక్షకులకు సేవలు ఎప్పటిలానే కొనసాగుతున్నట్లు బీబీసీ తెలిపింది. 2002 గుజరాత్ అల్లర్లపై 'ఇండియా.. ది మోదీ క్వశ్చన్' పేరిట బీబీసీ డాక్యుమెంటరీని రూపొందించింది. దానిని భారత్ తీవ్రంగా ఖండించింది. అదొక విద్వేషపూరిత చర్యగా అభివర్ణించింది. విదేశీ వ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ.. 'ఇది ఒక ప్రచార కార్యక్రమం. వారు ఎంచుకున్న కోణాన్ని ప్రచారం చేయడానికి మాత్రమే దీనిని రూపొందించారు' అని వ్యాఖ్యానించారు. కాగా, డాక్యుమెంటరీ వివాదంపై అమెరికా, బ్రిటన్ దేశాలు దూరం పాటించాయి.

## 2024 కల్లా 15 కోట్ల 5జీ యూజర్లు..

(మొదటిపేజీ తరువాయి)

అందుబాటులోకి వచ్చింది. ఈ ఏడాది చివరకు దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో 5జీ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు 5జీ సేవలకు అనుగుణంగా యూజర్లు సైతం తమ హ్యాండ్ సెట్లను అప్‌గ్రేడ్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో 2024 నాటికి 15 కోట్ల 5జీ మొబైల్ సబ్‌స్క్రైబర్లు ఉంటారని నోకియా అంచనా వేసింది.

**2జీ సబ్‌స్క్రైబర్లు 35 కోట్ల నుంచి 25 కోట్లకు..**

అదే సమయంలో 2024 కల్లా దేశవ్యాప్తంగా 4జీ, 5జీ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 99 కోట్లకు చేరుతుందని నోకియా పేర్కొంది. అలాగే అప్పటికీ 2జీ వినియోగించే వారి సంఖ్య 15 కోట్లుగా ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్‌లో 35 కోట్ల 2జీ సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు తెలిపింది. మరోవైపు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 2 కోట్ల 5జీ కస్టమర్లు ఉన్నట్లు వెల్లడించింది. గత ఏడాది అక్టోబరులో దేశంలో 5జీ సేవలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 2023-24 చివరికి 10 కోట్ల 5జీ కస్టమర్లను జత చేసుకోవాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది.

**8.5 కోట్ల మంది దగ్గర 5జీ ఫోన్లు..**

నోకియా నివేదిక ప్రకారం.. 2022లో భారత్‌కు ఏడు కోట్ల 5జీ డివైజ్‌లు దిగుమతి అయ్యాయి. మరోవైపు 73 కోట్ల యాక్టివ్ 4జీ యూజర్లలో 8.5 కోట్ల మంది దగ్గర 5జీని సపోర్ట్ చేసే ఫోన్లు ఉన్నాయి. నెట్వర్క్ అందుబాటులోకి వస్తున్న కొద్దీ 5జీ స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది.

**నెలకు 45 జీబీ డేటా వినియోగం..**

5జీ అమలు వల్ల దేశంలో డేటా వినియోగం గణనీయంగా పెరుగుతుందని నోకియా అంచనా వేసింది. 2027 నాటికి నెలకు ఒక్కో యూజర్ వినియోగించే సగటు డేటా 46 జీబీకి చేరుతుందని తెలిపింది. ప్రస్తుతం అది 19.5 జీబీగా ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధికంగా డేటా వినియోగించే దేశంగా భారత్ నిలుస్తుందని తెలిపింది.

## త్రిపురలో ప్రశాంతంగా ఎన్నికలు..

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన ఓట్ల లెక్కింపు మార్చి 2న జరగనుంది. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా తన ఓటు హక్కును అగర్తలాలో వినియోగించుకున్నారు. త్రిపురలో కచ్చితంగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల కోసం 31 వేల మంది పోలింగ్ సిబ్బంది, 25వేల మంది కేంద్ర భద్రతా బలగాలను మోహరించారు. 2024లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనుండగా.. ఈ ఏడాది తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. తాజాగా జరిగిన త్రిపుర ఎన్నికలతో మినీ సార్వత్రికం ప్రారంభమైనట్లైంది. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా-ఐపీఎఫ్‌టీతో కలిసి పోటీ చేస్తుండగా సీపీఎం-కాంగ్రెస్‌తో జట్టు కట్టి బరిలో నిలిచింది. ప్రద్యోత్ బిక్రమ్ మానిక్య దేవ్ వర్మ నేతృత్వంలోని తిప్రా మోతా పార్టీ సొంతంగానే ఎన్నికల క్షేత్రంలో తలపడుతోంది. ఈ ఏడాది ఎన్నికలకు జరిగిన తొలి రాష్ట్రం త్రిపుర. నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, 2024లో లోక్‌సభ ఎన్నికలకు ముందు మరో ఐదు రాష్ట్రాలు ఈ ఏడాది ఎన్నికలను ఎదుర్కోనున్నాయి.

## 10 కి.మీ.ల ప్రయాణానికి అరగంట

(మొదటిపేజీ తరువాయి)

డ్రైవింగ్ సాగే నగరాల్లో బెంగళూరు ప్రపంచంలోనే రెండో స్థానంలో నిలిచినట్లు తాజా అధ్యయనం వెల్లడించింది. ఈ జాబితాలో లండన్ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు తెలిపింది. డ్రైవింగ్‌కు సంబంధించి జియోలొకేషన్ సాంకేతికతలో ప్రముఖంగా ఉన్న టామ్‌టామ్.. ట్రాఫిక్ ఇండెక్స్ 2022 పేరుతో తాజా అధ్యయనం చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా 56 దేశాల్లోని 289 నగరాల్లో అధ్యయనం జరపగా.. అత్యంత నెమ్మదిగా ప్రయాణం సాగే నగరాల్లో బెంగళూరు ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. నగర కేంద్రంలో రోడ్డు మార్గంలో 10 కి.మీలు ప్రయాణం చేసేందుకు దాదాపు అరగంట సమయం (29 నిమిషాల 9 సెకన్లు) పడుతుందని తెలిపింది. గరిష్ఠంగా లండన్ నగరంలో 36 నిమిషాల 20 సెకన్లు పడుతోందని.. తదుపరి స్థానాల్లో ఐర్లాండ్ రాజధాని డబ్లిన్, జపాన్‌లోని సప్పోరో, ఇటలీలోని మిలాన్ నగరాలు ఉన్నట్లు తాజా అధ్యయనంలో పేర్కొంది. అత్యంత మెల్లగా వాహనం నడిచే నగరాల జాబితాలో బెంగళూరు(2), పుణె(6), ఢిల్లీ(34), ముంబయి(47) స్థానాల్లో ఉన్నాయి. వాహనాలు నెమ్మదిగా ప్రయాణించడం వల్ల సమయం, ఖర్చుతోపాటు కర్బన ఉద్గారాల ప్రభావంపైనా టామ్‌టామ్ అధ్యయనం చేసింది. రద్దీ సమయంలో ట్రాఫిక్ వల్ల పని గంటలు వృథా కావడాన్ని తాజా నివేదిక ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ జాబితాలో బెంగళూరు నాలుగో స్థానంలో నిలవగా.. డ్రైవర్లు ఏడాదికి 129 గంటలు నష్టపోతున్నట్లు తెలిపింది. భారీ ట్రాఫిక్ కారణంగా డ్రైవర్ల జేబులకూ చిల్లు పడుతోందని.. రద్దీ సమయంలో ఎక్కువ సమయం ట్రాఫిక్లో నిలిచిపోవడం వల్ల కర్బన ఉద్గారాలు భారీగా పెరుగుతున్నాయని చెప్పింది. కర్బన ఉద్గారాలను ఎక్కువగా విడుదల చేసే జాబితాలో లండన్ తొలి స్థానంలో ఉండగా.. బెంగళూరు ఐదో స్థానంలో నిలిచింది.

## సీఎంను కలిసిన చాగంటి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న గోశాలను సందర్శించిన చాగంటి కోటేశ్వరరావు, కే.ఐ. వరప్రసాద్ రెడ్డి. గోశాలను ఆసాంతం పరిశీలించారు చాగంటి కోటేశ్వరరావు. గోశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు చాగంటి కోటేశ్వరరావు.

# అప్పుల్లో ముంచేశారు..!

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టివేశాడని చంద్రబాబు నాయుడు విమర్శించారు. కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలో చంద్రబాబు రోడ్ షో, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ.. సీఎం జగన్ ప్రజలపై రూ.10 లక్షల కోట్ల రుణభారం మోపారని తెలిపారు. ఒక ఇంట్లో ఐదుగురు సభ్యులు ఉంటే వారిపై రూ.10 లక్షల అప్పు ఉన్నట్టు లెక్క అని చంద్రబాబు వివరించారు. ఆ అప్పు మీరే కట్టాలి... జగన్ మోహన్ రెడ్డి కట్టడు అని వ్యాఖ్యానించారు. రేపు ఎన్నికల్లో ఓడిపోతే ఎక్కడికి పారిపోతాడో, ఏ జైలుకు పోతాడో తెలియదు అని వ్యంగ్యం ప్రదర్శించారు. కానీ అప్పు మాత్రం మన నెత్తిపైనే ఉంటుందని, బ్యాంకు వాళ్లు వచ్చేది మన ఇంటికేనని స్పష్టం చేశారు. మన ఆస్తులను, మన రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి అని వివరించారు. ప్రజలు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సైకో పాలన కొనసాగుతోందని అన్నారు. వచ్చి నాలుగేళ్లయినా ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రజలు ఇంకా ఇబ్బందుల్లోనే ఉన్నారని వెల్లడించారు. ప్రజలు కష్టాల్లో ఉంటే తాను మాత్రం ఎంజాయ్ చేస్తున్నాడని అన్నారు. ఇది సైకో లక్షణం అని తెలిపారు. దేశంలోనే అధిక ధరలు ఉండే రాష్ట్రం ఏపీనే అని వెల్లడించారు. అధికారం అనే రాయితో ప్రతిపక్షాలను, ప్రజలను కొడుతున్నాడని, చివరికి తనకు తానే కొట్టుకుంటాడని ఎద్దేవా చేశారు. ఏం చేస్తున్నాడో, ఏం చేయాలో తెలియని పరిస్థితిలో జగన్ ఉన్నాడని వ్యంగ్యం ప్రదర్శించారు. జగన్‌ను చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఏ కంపెనీలు ముందుకొస్తాయని చంద్రబాబు ప్రశ్నించారు. జగన్‌ను చూసి పిక్ పాకెట్ గాళ్లు, పేటీఎం బ్యాచ్ వాళ్లు వస్తారని సెటైర్ వేశారు. టీడీపీ అంటే సంక్షేమం, అభివృద్ధి, వ్యవసాయం, మహిళల రక్షణ అని వివరించారు. వైసీపీ అంటే దొంగ మద్యం, జే బ్రాండ్లు, బ్లేడ్ బ్యాచ్ అని విమర్శించారు. రాష్ట్రంలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు... నేను ఎప్పుడైనా కరెంట్ చార్జీలు పెంచానా? లోటు బడ్జెట్ ఉన్నా పెట్రోల్, డీజిల్ ధరలు, విద్యుత్ చార్జీలు పెంచకుండా పాలించిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 48 రకాల పన్నులు వేసిన ఘనుడు ఈ ఘరానా దొంగ జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు. మమ్మల్ని నమ్ముకున్న ప్రజలు ఇంత నిస్సహాయ స్థితిలో ఉంటే ఏం చేయలేకపోతున్నామన్న బాధ, ఆవేదన కలుగుతోందని చెప్పారు. జగన్ బటన్‌లు నొక్కి కాలయాపన చేస్తున్నాడని రాబోయే రోజుల్లో అసలు బటన్ జనం నొక్కుతారన్నారు. రాజధాని మార్చే అధికారం రాష్ట్రానికి లేదని, పోలవరాన్నీ గోదావరిలో కలిపేశాడని మండిపడ్డారు.

**రూ.2వేల నోట్లన్నీ తాడేపల్లి ప్యాలెస్‌కే**

రూ.వేల కోట్ల ఆస్తిపరుడైన జగన్.. పేదలకు, ధనికులకు మధ్య పోరాటం అంటూ కొత్త వేషాలు వేస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజల మధ్య కుల, మత, ప్రాంతాల చిచ్చుపెట్టి చలికాసుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజలపై 45 రకాల పన్నులు వేసిన ఘరానా దొంగ జగన్ రెడ్డి అని విమర్శించారు. నిలువుదోపిడీతో ప్రజలందరినీ దోచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల రక్తం తాగే జలగలు వైసీపీ నేతలని దుయ్యబట్టారు. ప్రజల్ని ఇబ్బందిపెడుతూ ఆనందపడే సైకో ముఖ్యమంత్రి జగన్ అని విమర్శించారు. చెప్పిన అబద్ధం మళ్లీ చెప్పని జగన్ ఆస్కార్ అవార్డుకు అర్హుడని ఎద్దేవా చేశారు. గోదావరి జిల్లాల్లో కూడా ఇసుక దొరకని చిదంబర రహస్యం ఏంటని చంద్రబాబు ప్రశ్నించారు. పదో తరగతి ఫెయిల్ అయిన జగన్.. కల్యాణమస్తు అమలుకు మాత్రం పదో తరగతి పాస్ కావాలంటున్నారని మండిపడ్డారు. కట్టిన టిడ్కో ఇళ్లు కూడా లబ్ధిదారులకు ఇవ్వలేని సీఎం.. పేదల కోసం చేసిన సంక్షేమం ఏంటని నిలదీశారు. రాష్ట్రంలో రూ.2వేల నోట్లన్నీ తాడేపల్లి ప్యాలెస్‌కే వెళ్తున్నాయని ఆరోపించారు. సంక్షేమం, అభివృద్ధి అంటే గుర్తొచ్చేది తెలుగుదేశం పార్టీ అని, వైకాపా అంటే బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లు గుర్తొస్తాయన్నారు. ఇటు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై చంద్రబాబు మండిపడ్డారు. ఐదు రూపాయలకి రేషన్ బియ్యం కొని ఆఫ్రికాకి కాకినాడ ఎమ్మెల్యే ఎగుమతి చేస్తున్నాడన్నారు. ప్రజలకు దక్కాల్సిన రేషన్ బియ్యాన్ని ఎమ్మెల్యే ద్వారంపూడి ఆఫ్రికాకు అక్రమ రవాణా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తండ్రి సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్, తమ్ముడు రైస్ మిల్లర్ల అసోషియేషన్ ప్రెసిడెంట్. తోడుదొంగలు ఒకే ఇంట్లో ఉండి గూడుపుఠాణి చేస్తున్నారు. పోర్టు ద్వారా బియ్యం ఎగుమతులు చేస్తున్నాడు, ఎమ్మెల్యేకి ఆఫ్రికాలో కూడా గోడౌన్లు ఉన్నాయన్నారు చంద్రబాబునాయుడు.

## కుటుంబ సాధికార సారథులు

### టీడీపీలో కొత్త వ్యవస్థ..

కాకినాడ, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): టీడీపీలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. ప్రతి 30 కుటుంబాలకు సాధికార సారథులను నియమిస్తామని చెప్పారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు.. జగ్గంపేటలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు న్యాయం చేయలేకపోయామని.. ఈసారి అలా జరగకుండా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్‌చార్జ్‌లందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా వీళ్లు పనిచేస్తారని వివరించారు. సాధికార సారథులుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందని చెప్పారు. ప్రతి కుటుంబానికీ న్యాయం చేసేందుకు ఈ విభాగం పనిచేస్తుందని చంద్రబాబు తెలిపారు.



## ఇది పాషాణ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాలి. విశాఖపట్నం కె.జి.హెచ్.లో మృతి చెందిన నవజాత శిశువును స్వస్థలానికి చేర్చేందుకు అంబులెన్స్ ఇవ్వకుండా ఇబ్బందిపెట్టడంతో- ఆ బిడ్డ తల్లితండ్రులు 120 కి.మీ. చిన్నపాటి ద్విచక్ర వాహనం మీద మృతదేహాన్ని తీసుకువెళ్లడం తీవ్ర ఆవేదన కలిగించింది. పాడేరు ప్రాంతం ముంచింగుపుట్టు మాండ్లమ్ కుమడ గ్రామానికి చెందిన శ్రీమతి మహేశ్వరి, శ్రీ కొండబాబు దంపతులు పుట్టెడు శోకాన్ని దిగమింగుకొని ఆ శిశువు మృతదేహాన్ని తీసుకువెళ్లారు. ఆ దంపతుల వేదన విన్న ఎవరికైనా గుండె కరుగుతుంది. పాషాణ ప్రభుత్వంలో మాత్రం స్పందన ఉండదు. కేజీహెచ్ లో గిరిజనులకు సాయపడేందుకు ఎస్టీ సెల్ ఉన్నా, ఆసుపత్రిలో ఉన్నతాధికారులు ఉన్నా పట్టించుకోకపోవడం అమానవీయం. ఆస్పత్రుల నిర్వహణ, ప్రజారోగ్యంపై పాలకులు ఎంత శ్రద్ధ చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు. బిడ్డ మృతదేహంతో 120కి.మీ. మోటార్ సైకిల్ మీద వెళ్ళిన ఆ గిరిజన దంపతులకు వైసీపీ సీఎం క్షమాపణలు చెప్పాలి. ఈ తరహా ఘటన మన రాష్ట్రంలో మొదటిది కాదు. కొద్ది నెలల కిందటే తిరుపతి రుయా ఆసుపత్రి నుంచి బిడ్డ మృతదేహాన్ని తరలించేందుకు ఓ తండ్రిపడ్డ ఆవేదనను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. మచిలీపట్నం సముద్ర తీరంలో ఓ బాలుడు చనిపోతే ఆ బిడ్డ మృతదేహాన్ని బంధువులు బైక్ మీద తీసుకువెళ్లారు. ఆసుపత్రుల్లో ఉన్న మహాప్రస్థానం వాహనాల పథకం ఏమైంది? మహాప్రస్థానం వాహనాలే కాదు, అంబులెన్సుల నిర్వహణ కూడా సక్రమంగా ఉండటం లేదు. బెంజి సర్కిల్లో అంబులెన్సులు నిలబెట్టి డ్రోన్ విజువల్స్ తీసి జెండా ఊపితే ప్రయోజనం ఉండదు. వైద్య ఆరోగ్య శాఖకు రూ.14 వేల కోట్ల బడ్జెట్ ఇచ్చామని చెబితే సరిపోదు. ప్రజలకు సేవలు అందాలి. ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు కల్పించలేని పాలకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకొనేందుకే- విశాఖలో రాజధాని అభివృద్ధి చేస్తాం.. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు పవన్ కళ్యాణ్.

## టీడీపీకి మరో షాక్..

(మొదటిపేజీ తరువాయి)

అయితే, 2009లో వెంకటరమణ టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. ఇక, వెంకటరమణతో పాటుగా టీడీపీ రైతు విభాగం రాష్ట్ర నాయకుడు సయ్యపరాజు గుర్రాజు కూడా వైఎస్సార్సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.. 1999లో వ్యాపారాలు వదులుకుని టీడీపీలో చేరాను. దివంగత నేత వైఎస్సార్‌తోనూ నాకు సత్సంబంధాలు ఉన్నాయి. 2009లో టీడీపీ తరపున ఎమ్మెల్యేగా బీఫారమ్ ఇచ్చారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందాను. 2014లో నన్ను నామినేషన్ వేయమని చంద్రబాబు చెప్పారు. వేశాక విత్ డ్రా చేసుకోమని బలవంతం చేశారు. ఆ బాధతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. కానీ ఎమ్మెల్సీ ఇస్తామని నమ్మించారు. చెప్పుకింద తేలులాగ నన్ను తొక్కిపెట్టారు . నన్ను నమ్ముకున్న కార్యకర్తలను కూడా తొక్కేశారు. మొట్టమొదటిసారిగా బీసీ అభ్యర్థిగా గెలిచిన నన్ను లెక్కచేయలేదు. పొత్తులో భాగం అని చెప్పి కామినేని శ్రీనివాసరావుకి టిక్కెట్ ఇచ్చి, నన్ను మోసం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీలో ఉండకూడదనుకున్నాను. ఇచ్చినమాట నిలపెట్టుకునే వ్యక్తి సీఎం జగన్. బీసీల అభివృద్ధిని జగనే చేయగలడు. సీఎం జగన్ ఏం చెప్పినా చేయడానికి సిద్ధం. కారుమూరి నాగేశ్వరరావు నాకు మంచి స్నేహితుడు. పార్టీ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తాం. పదవులు శాశ్వతం కాదు, మనం చేసే పనులే ముఖ్యం అంటూ కామెంట్స్ చేశారు.

## సునీల్ యాదవ్‌కు బెయిల్ ఇవ్వొద్దు..

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యకేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ బెయిల్ పిటిష్ప గురువారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్‌కు బెయిల్ ఇవ్వొద్దంటూ వివేకా సతీమణి సౌభాగ్యమ్మ హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో సునీల్ కీలక పాత్ర పోషించాడని, బెయిల్ ఇస్తే ఆధారాలు తారుమారు చేయడంతో పాటు సాక్షులను బెదిరిస్తారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. 2019 మార్చి 15న హత్య జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు జరిగిన అనేక పరిణామాలను ఇంప్లీడ్ పిటిషన్ ద్వారా కోర్టుకు వెల్లడించారు. ''వివేకా హత్య తర్వాత నిందితుల వల్ల నేను, నా కుమార్తె ఎంతో మానసిక క్షోభ అనుభవించాం. బెయిల్ ఇవ్వొద్దని ఇంప్లీడ్ పిటిషన్ వేసే హక్కు బాధితులకు ఉంటుంది'' అని సౌభాగ్యమ్మ తెలిపారు. సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ఈనెల 27కి వాయిదా వేసింది. వివేకా హత్యకేసులో నిందితులుగా ఉన్న సునీల్ యాదవ్, ఉమాశంకర్, దేవిరెడ్డి శివశంకర్‌లు చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఏ1గా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌పై బయట ఉన్నారు. మరో నిందితుడు దస్తగిరి అప్రూవర్గా మారాడు. నిందితులకు సంబంధించిన బెయిల్ పిటిషన్లు సైతం తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో రెండు రోజుల క్రితం సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును నాంపల్లిలోని సీబీఐ కోర్టు విచారిస్తోంది.

## మూడు రాజధానులే మా ప్రభుత్వ విధానం

అమరావతి, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర రాజధానిపై ప్రభుత్వ వైఖరి ఇదేనంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మూడు రాజధానులే తమ ప్రభుత్వ విధానమంటూ స్పష్టం చేశారు. ఈ విషయం అసెంబ్లీ సాక్షిగా చెప్పామని వెల్లడించారు. మా ముఖ్యమంత్రి జగన్, మా ఆర్థికమంత్రి బుగ్గన అసెంబ్లీలో చెప్పారని బొత్స వివరించారు. దాన్ని తాము అందరం సమర్థించామని, ఇదే తమ ప్రభుత్వ విధానం అని, ఇందులో మరో వాదనకు తావులేదన్నారు. అమరావతి శాసన రాజధాని, విశాఖ పరిపాలన రాజధాని, కర్నూలు న్యాయ రాజధాని అని బొత్స వివరించారు. ఇది ప్రభుత్వ నిర్ణయం అని, ఇకపైనా ఇదే కొనసాగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. 26 జిల్లాలు కూడా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, చంద్రబాబు హోల్ సేల్‌గా అవినీతి చేశాడు కాబట్టే ప్రజలు హోల్ సేల్‌గా ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. హోల్ సేల్ ఎవరో, రిటైల్ ఎవరో ప్రజలకు బాగా తెలుసని అన్నారు. లోకేశ్ పాదయాత్రను పట్టించుకోనవసరం లేదంటూతేలిగ్గా తీసిపారేశారు.

## అప్పర్ భద్ర ప్రాజెక్టు సీమకు మరణ శాసనం

(మొదటిపేజీ తరువాయి)

బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి. మూడు రాజధానులు పేరిట ఏపీ ప్రజలకు మూడు నామాలు పెడుతున్నారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. వివేకానంద రెడ్డి కేసులో ఇరుక్కొని వాటి వాసన కడుక్కోలేకపోతున్నారు. ఏపీ అభివృద్ధి కోసం పాటుపడకుండా మూడు ముక్కలాట రాజధానుల కోసం కృషి జగన్ తహతహలాడుతున్నాడన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలనే కేంద్ర నిర్ణయం తప్పు అన్నారు. మూడు రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకుండా అప్పర్ భద్ర ప్రాజెక్టును నిర్మించాలనుకోవడం అన్యాయం అన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు రాయలసీమకు మరణశాసనం లాంటిదే అని అభిప్రాయపడ్డారు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి. అప్పర్ భద్రా ప్రాజెక్టును వెంటనే ఆపాలన్నారు రాజశేఖరరెడ్డి..రాజకీయాలు ముఖ్యం కాదు నాకు రాయలసీమ అభివృద్ధి ముఖ్యం అన్నారు బైరెడ్డి రాజశేఖరరెడ్డి.. పార్టీలకతీతంగా అందరూ ఈ ఉద్యమంలో పాల్గొనాలన్నారు బైరెడ్డి. ఈనెల 28న సేవ్ రాయలసీమ పేరుతో చలో ఆదోని లో భారీగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కర్నూలు నుంచి 25న మొదలుపెట్టే పాదయాత్రలో ప్రజలు భారీగా పాల్గొనాలన్నారు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.

## రష్యాకు పట్టిన గతే చైనాకు..

(మొదటిపేజీ తరువాయి)

చైనా పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. 51 ఏళ్ల నిక్కీ హెలీ సౌత్ కరోలినాకు రెండు సార్లు గవర్నర్ గా పనిచేశారు. ఇటీవల చైనా స్పై బెలూన్ వివాదంలో అమెరికా, చైనాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న తరుణంలో నిక్కీ హెలీ చైనాను నేరుగా హెచ్చరించారు. సౌత్ కరోలినాలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో తన మద్దతుదారులను ఉద్దేశించి హేలీ చైనాను దుయ్యబట్టారు. అమెరికా సైన్యం గతంలో కన్నా చాలా బలంగా ఉందని.. మరింత సామర్థ్యాన్ని పెంచుకుందని ఆమె అన్నారు. బలమైన సైన్యం యుద్ధాలను ప్రారంభించదని.. యుద్ధాలను నిరోధిస్తోందని ఆమె వెల్లడించారు. మేము మా స్నేహితులు ఇజ్రాయిల్, ఉక్రెయిన్ తరుపున నిలబడటంతో పాటు శత్రువులు ఇరాన్, రష్యాలను నిలువరిస్తాం అని అన్నారు. సోవియట్ యూనియన్ లాగే చైనా చరిత్ర కూడా ముగుస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉంటే జో బైడెన్ లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారు నిక్కీ హెలీ. 20వ శతాబ్ధపు నాయకులను నమ్మితే 21 శతాబ్ధపు పోరాటంలో అమెరికా గెలవదని అన్నారు.

## నీటి భద్రత ఆందోళనకర అంశం

(మొదటిపేజీ తరువాయి)

నీటి సంరక్షణ ప్రాధాన్యాన్ని గుర్తు చేసేలా 'జల్ జన్ అభియాన్' కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీలు చేపట్టడంపై ప్రధాని హర్షం వ్యక్తంచేశారు. 21వ శతాబ్దంలో భూమిపై ఉన్న పరిమిత వనరుల తీవ్రతను ప్రపంచం గుర్తించిందని.. అధిక జనాభా కలిగిన మనలాంటి దేశానికి నీటి భద్రత అనేది అతిపెద్ద సవాల్‌గా మారుతోందన్నారు.

**నీరు ఉంటేనే.. రేపు అనేది ఉంటుంది**

ఈ అమృత్ కాల్‌లో మన దేశం నీటినే భవిష్యత్తుగా చూస్తోందని ప్రధాని అన్నారు. నీరు ఉంటేనే రేపు అనేది ఉంటుందన్నారు. అందువల్ల నీటి సంరక్షణకు నేటి నుంచే ఉమ్మడిగా కృషిచేయాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా గుర్తుచేశారు. నీటి సంరక్షణ కోసం ఇప్పటికే జరుగుతున్న ప్రయత్నాలపై సంతృప్తి వ్యక్తం చేసిన మోదీ.. తాజాగా బ్రహ్మకుమారీలు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రయత్నానికి మరింత బలం చేకూరుతుందన్నారు. నీటి సంరక్షణ సామాజిక సంస్కృతి అని.. అదే మన సామాజిక ఆలోచనలకు కేంద్రంగా ఉందన్నారు. అందుకే, మనం నీటిని భగవంతుడిగా, నదులను తల్లిగా భావిస్తామని గుర్తు చేశారు. జలవనరులను కాపాడుకొనేందుకు గతంలోని చైతన్యాన్ని పునరుజ్జీవింపజేస్తూనే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు పరిష్కారాలు వెతకాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీటి సంరక్షణ విలువ పట్ల దేశ ప్రజలకు విశ్వాసం కలిగించాలని.. అలాగే, నీటి కాలుష్యానికి కారణమయ్యే అడ్డంకులను తొలగించాలని సూచించారు. జల సంరక్షణలో బ్రహ్మకు మారీలు వంటి భారతదేశ ఆధ్యాత్మిక సంస్థల పాత్రను ప్రశంసించారు. నమామి గంగా క్యాంపెయిన్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని మోదీ గుర్తు చేశారు.

## బీజేపీకి కన్నా గుడ్‌బై

అమరావతి, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): బీజేపీకి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గుడ్ బై చెప్పారు. గురువారం గుంటూరులోని తన నివాసంలో ముఖ్య అనుచరులతో సమావేశమైన అనంతరం తన రాజీనామాను ప్రకటించారు. కన్నాతో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న కన్నా లక్ష్మీనారాయణ.. నేడు పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. రాజీనామా లేఖను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పంపినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం పట్ల ఆకర్షితుడినై బీజేపీలో చేరానని చెప్పారు. ''2014లో బీజేపీ చేరా. ఒక సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ వచ్చా. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పర్యటించి 2019 ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించా. 2024 ఎన్నికల్లో ఏపీలో భాజపాను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేశా. సీఎం జగన్ అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా చాలా పోరాటాలు చేశా. ప్రజల తరపున అనేక సమస్యలపై పోరాడా. కరోనా తర్వాత నన్ను మార్చి సోము వీర్రాజును అధ్యక్షుడిగా చేశారు. ఆయన ప్రవర్తన నచ్చకే రాజీనామా చేశా. స్థానిక నాయకుల వైఖరి కారణంగా పార్టీలో మనుగడ సాగించలేను. నాతో పాటు రాజీనామా చేసిన మిత్రులకు ధన్యవాదాలు'' అని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. అయితే మోదీపై ఉన్న అభిమానం ఎప్పటికీ చెక్కుచెదరని చెప్పారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానన్నారు.

**రాజకీయ దురుద్దేశంతోనే ఆరోపణలు: జీవీఎల్**

కన్నా వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు జీవీఎల్. కన్నాకు బీజేపీ సముచిత గౌరవం ఇచ్చిందన్న ఆయన.. ఏపీ అధ్యక్షుడిగా.. జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పదవులు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ, రాజకీయ దురుద్దేశ్యంతోనే కన్నా ఆరోపణలు చేస్తున్నారు.. అందుకే రాజీనామా ప్రకటన చేశారని విమర్శించారు.. గతంలోనూ.. ఇప్పుడూ సోము వీర్రాజుపై కన్నా చేసిన వ్యాఖ్యలు సముచితం కాదని స్పష్టం చేసిన జీవీఎల్.. కేంద్ర పార్టీ అనుమతితోనే సోము వీర్రాజు నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.. సోము వీర్రాజు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోలేదని తేల్చిచెప్పారు.. ఇదే సమయంలో.. నాపై కన్నా చేసిన వ్యాఖ్యలపై స్పందించనంటూ.. స్పష్టం చేశారు. ఇక, బయట పార్టీ నుంచి వచ్చిన వారికి అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదని.. అలాంటి కన్నా లక్ష్మీనారాయణను బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా చేసిందనే విషయాన్ని మర్చిపోవద్దు అన్నారు జీవీఎల్ నరసింహారావు.

## పోలవరం ఎప్పటికి పూర్తిచేస్తారో చెప్పాలి?

(మొదటిపేజీ తరువాయి)

2020 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అసెంబ్లీలో వ్యంగ్యంగా మాట్లాడారు. నాలుగు నెలల నుండి సోమశిల జలాశయ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని జలాశయాల పరిస్థితి పై కేంద్ర జల వనరుల శాఖామంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ కు నివేదిక అందజేస్తాం..ఎన్నికల దృష్ట్యా కర్ణాటక జలాశయాలకు నిధులు ఇస్తూ .ఏపీకి కేంద్రం మొండి చేయి చూపింది. రాష్ట్రంలో మూడు రాజధానుల విషయంలో ఆర్థిక మంత్రి బుగ్గన తన కడుపులో ఉన్నది ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం పక్కా మోసంగా వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయ వ్యవస్థలపై కూడా గౌరవం లేదు.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని చేసినా అమరావతి రాజధానిగా నిలుస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు రామకృష్ణ.

## ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ తిరస్కరణ




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ఢిల్లీ మద్యం కుంభకోణం మనీలాండరింగ్ వ్యవహారంలో నిందితుల బెయిల్ పిటిషన్లను రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సమీర్ మహేంద్రు, శరత్ చంద్రారెడ్డి, అభిషేక్ బోయినపల్లి, బినోయ్ బాబు, విజయ్ నాయర్లు దాఖలు చేసిన బెయిల్ పిటిష్ప న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతుందని, బెయిల్ ఇవ్వొద్దని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ వాదనలు వినిపించింది. తాజాగా సౌత్ గ్రూప్ నుంచి మాగుంట రాఘవ, గోరంట్ల బుచ్చిబాబును అరెస్టు చేశామని.. వీరిచ్చిన సమాచారం ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నామని ఈడీ వివరించింది. నిందితులకు బెయిల్ ఇస్తే ఇతర సాక్షులను, దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని బెయిల్ ఇవ్వొద్దని ఈడీ కోరింది. ఈడీ విజ్ఞప్తి మేరకు నిందితుల బెయిల్ పిటిన్లను కోర్టు తిరస్కరించింది.

## సిటీ ఆపరేషన్ సెంటర్ పనులను పరిశీలించిన కమిషనర్ అనుపమ



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 16, మనం న్యూస్ : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పాత భవనాన్ని తొలగించి అదే ప్రాంతంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ పనులను తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి గురువారం పరిశీలించారు. ఇంజనీరింగ్, ఏయికామ్ ప్రతినిధులతో కమిషనర్ అనుపమ మాట్లాడుతూ సీవోసీ భవనం పూర్తైతే నగరపాలక సంస్థ ఆధునిక వసతులతో ప్రజలకు అందుబాటులోకి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకొని పనులు ఆలస్యం కాకుండా పూర్తి చేయాలన్నారు. 80 కోట్లతో నిర్మిస్తున్న ఈ భవంనం ఆలస్యం కాకుండా సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్న విషయాన్ని ప్రస్థావిస్తూ ఆలస్యం పెరిగేకొద్ది ప్రజలు అసౌకర్యాన్ని ఎదుర్కొంటారని చెబుతూ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్లాన్ అప్రూవల్ ఆలస్యం అవుతున్న విషయాన్ని ఏయికామ్ ప్రతినిధులతో మాట్లాడుతూ మరింత జాప్యం జరిగితే సహించేది లేదని హెచ్చరికలు జారీ చేస్తూ మరోమారు తాను వచ్చేటప్పటికి పనులు వేగవంతం కాకపోతే తగు చర్యలు చేపట్టవల్సి వస్తుందని కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ, డిఈ దేవిక, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనముగా మొగలిరేశ్వర స్వామి గజారోహణం కలుస్తా పనం



బంగారుపాలెం, ఫిబ్రవరి 16, మనం న్యూస్: మొగలి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా రెండవ రోజు ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్. కార్యనిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ అర్చకులు దండుపాన్ని గురువులు. సోమేశ్వర గురుకుల. ఆస్టేశ్వర గురుకుల. వారి ఆదరములో ఆలయాన్ని శుభ్రపరచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్ని వస్తువులు ఏర్పాటు చేశారు. దజారోహణము . స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రాత్రి అభిషేకం హంస వాహనంపై నాలుగు మూడో వీధుల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉభయదారులుగా కరుణ సంక్షేమ సంఘం బంగారు పాల్యం వ్యవహరించారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి బంగారుపాళ్యం మండలంలోని గాక జిల్లాలోని పలమనేరు చిత్తూరు కేజీ సత్రం నుండి కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి కూడా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తరలి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంకు ఆర్థిక సహాయం



కుప్పం, ఫిబ్రవరి 16, మనం న్యూస్ : కుప్ప మున్సిపాలిటీ 12వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త సబ్జాన్ మేస్త్రి మృతి చెందడంతో అతను అంతక్రియలకు గాను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ తరపున 10 వేలు రూపాయలు అందజేసిన యూనిట్ ఇంచార్జ్ మాణిక్యం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ రవి అధ్యక్షులు ఇర్ఫాన్ , కమల్ అతని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

## అచ్చమ్మ అగ్రహారం పాఠశాలను సందర్శించిన కేంద్ర విద్యా బృందాలు



పాకాల, ఫిబ్రవరి 16, మనం న్యూస్: పాకాల మండలంలోని అచ్చమ్మ అగ్రహారం పాఠశాలను ఎన్సీఇఆర్టీ,ఎస్సీఇఆర్టీ బృందాల సభ్యులు ఉదయం సందర్శించడం జరిగింది. వారు పాఠశాలలో గల మౌళిక మౌలిక సదుపాయాలు, విద్యార్థి కేంద్రీకృత విద్య, మధ్యాహ్న భోజనం, పాఠశాల మరుగుదొడ్లు, జగనన్న గోరుముద్ద, అమ్మవడి వంటి అనేక కార్యక్రమాల మీద ఆరా తీయడం జరిగింది. ఎస్సీఇఆర్టీ డైరెక్టర్ మృదుల భరద్వాజ్ పాఠశాల సందర్శన పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్సీఇఆర్టీ మెంటార్ ఉపాధ్యాయులు దివ్య సింగ్ మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం పాఠశాలలో రూపురేఖలు మార్చిందని, పాఠశాల చాలా అందంగా ఉందని, పాఠశాలలో అమలయ్యే అనేక కార్యక్రమాలు చాలా బాగున్నాయని తెలియజేశారు .మరో మెంటార్ పంకజ్ ఉత్రేజా మాట్లాడుతూ తాము ఇక్కడ పరిశీలించిన అన్ని విషయాలు చర్చించి ఢిల్లీలో తమ పాఠశాలల్లో కూడా ఇదేవిధంగా అమలు జరిగేలా చూస్తామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి బాబ్జి దగ్గరుండి సందర్శన బృందానికి పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సదుపాయాల గురించి కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓ సురేష్ , ఢిల్లీ టీం అనురాధ, భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జ్ , ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ జ్యోతి పాల్గొన్నారు.

# మన నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విజయవంతం: ఎమ్మెల్యే

**-2024 ఎన్నికల్లో వైయస్ పార్టీ గెలిపిద్దాం.**

**-మరొకసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చూద్దాం -ఎమ్మెల్యే**



బంగారుపాలెం, ఫిబ్రవరి 16, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని స్థానిక మార్కెట్ సమీపమున గురువారం జరిగిన వైఎస్ఆర్ పార్టీ నాయకులతో గ్రామ వాలంటరీ నాతో. గ్రామ కన్వీనర్లతో మండల కన్వీనర్ తో పలువురు వైయస్సార్ పార్టీ నాయకులతో మన పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు. మన జిల్లా పెద్దాయన రాష్ట్ర మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాల మేరకు బంగారుపాలెం మండలంలోని వైయస్సార్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల్లోరాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించే విధముగా ప్రతి కార్యకర్త సైనికులాగా పనిచేసే ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించే విధముగా చూడడమే మన అందరి ఉద్దేశం అని అన్నారు. అలాగే కడప గడపకు వెళ్లి వాలంటీర్లు రాజకీయ నాయకులు పంచాయతీ బూత్ కన్వీనర్లు ప్రతి కార్యకర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించి విధముగా చూడడమే పంచాయతీ బూత్ కమిటీ కన్వీనర్లు బాధ్యతని సమావేశంలో ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు పూతలపట్టు నియోజక వర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి 1. 20 . లక్షలు నిధులు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశంలో కార్యకర్తలకు తెలియజేశారు. బంగారుపాలెం నుండి రాగిమేన పేట వరకు రోడ్డు కు మరమ్మతుల కోసం త్వరలో ప్రభుత్వం నుండి నిధులు వస్తుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని రానున్న ఎన్నికల్లో వైయస్ పార్టీ జెండాను ఎగరవేసి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించే విధముగా చూడాలని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం 175. కు. 175 సీట్లు గెలిచే విధంగా చూడాలని కార్యకర్తలకు తెలియజేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ జెండాను ప్రతి ఒక్కరు ఎగరవేసి అభ్యర్థులు గెలిపించే విధముగా చూడడమే జగనన్న ఉద్దేశం అని అన్నారు. అంతకుముందు మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గ నియోజవర్గం పరిశీలకుడు ఎంబి. కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కిందని అన్నారు. ఇందులో భాగముగా ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ప్రజల కోసం సంక్షేమ పథకాలు చేపట్టి ఘనత కూడా ముఖ్యమంత్రి కె తగ్గిందని మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్. ఎంపీపీ అమరావతి. మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా. మార్కెట్ చైర్మన్ నరే సోమశేఖర్ మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి.ప్రవీణ్ కుమార్ రెడ్డి. సింగల్ విండో అధ్యక్షులు దత్తిరెడ్డి. ప్రభు నాయుడు. తోట శ్రీహరి. సుబ్రహ్మణ్యం. పరదేశి. మిధున యువసేన అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. తుమ్మ కుప్పం వైయస్సార్ పార్టీ యువ నాయకుడు మంజు కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ నాయకుడు మహేంద్ర. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా. తగ్గువారి పల్లి సర్పంచి వాణిప్రియ. సర్పంచి బాబు రెడ్డి. పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభిమానులు.. పంచాయతీ కన్వీనర్లు ఎంపీటీసీలు సర్పంచులు రాజకీయ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని నమ్మిన ఖాజాపీర్, దాదాపీర్

**- కుల,మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు**

**- కొనియాడిన ఆర్డీఓ ఎం.ఎస్. మురళీ**

**- నెలరోజుల వ్యవధిలో శ్రీవారి అన్నదాన ట్రస్ట్ 50 టన్నుల కాయగూరలు వితరణ**




మదనపల్లె,ఫిబ్రవరి 16, మనం న్యూస్ : తిరుమల శ్రీవారి నిత్యాన్నదానానికి నెలరోజుల వ్యవధిలో 50 టన్నుల కూరగాయలు వితరణగా ఇవ్వడం,పేదలు నివసించే కాలనీలలో ఉచితంగా కూరగాయలు పంపిణీ చేయడానికి మతం అడ్డురాదనే విషయాన్ని కే.జే మండి యజమానులు దాదాపీర్,ఖాజాపీర్ నిరూపించారని మదనపల్లె ఆర్డీఓ ఎం.ఎస్ మురళీ కొనియాడారు.గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం నిత్య అన్నదానానికి మదనపల్లె కే.జే కాయగూరల మండి నిర్వహకులు దాదాపీర్, ఖాజాపీర్ 12 టన్నుల కాయగూరలు, ఆకుకూరలు వితరణగా అందజేశారుసొంత నిధులతో రెండు వాహనాలను సమకూర్చి కాయగూరలు తిరుమలకు పంపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె ఆర్డీఓ ఎం.ఎస్ మురళీ హాజరై జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ మాట్లాడుతూ సేవ చేయడానికి మతం అడ్డురాదనే విషయాన్ని దాదాపీర్, ఖాజాపీర్ వారి సంతానం నిరూపించారని ప్రశంసించారు.కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు దేశంలోని నలుమూలల నుండి ప్రతిరోజు వేలాది మంది భక్తులు వస్తుంటారని వారికి నిత్య అన్నదానం కార్యక్రమం ద్వారా టిటిడి వారు అన్నప్రసాదం అందిస్తారన్నారు. అటువంటి బృహత్తర కార్యక్రమానికి కే.జే. కూరగాయల మండీ యజమానులు ఖాజాపీర్, దాదాపీర్ భాగస్వాములు కావడం గొప్ప విషయమన్నారు.తమకు వున్నంతలో కొంత పేదలకు ఇవ్వాలనే ఆలోచనతో పేదలు నివశించే కాలనీలలో ఉచితంగా కూరగాయలు పంపిణీ చేసి పేదల ఆకలి తీర్చడానికి సాయం చేయడం గొప్ప విషయమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని సమాజసేవా కార్యక్ర మాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.-సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందువుంటాం : కేజే మండి యజమానులు ఖాజాపీర్,దాదాపీర్ఈ సందర్బంగా ఖాజాపీర్, దాదాపీర్ మాట్లాడారు. శ్రీవారి అన్నదానానికి కాయగూరలు వితరణగా ఇచ్చిన నాటి నుండి అనారోగ్యంతో ఉన్న ఆరోగ్యం కుదుటపడి ఆరోగ్యంగా వున్నానని ఖాజాపీర్ సంతోషం వ్యక్తం చేశారు.మాకు వున్నంతలో పేదలకు సాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని దాదాపీర్ తెలి పారు.శ్రీవారి ఆలయానికి కాయగూరలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని వివరిం చారు.ప్రతి నెల కాయగూరలు,ఆకుకూరలు పంపిస్తామని తెలిపారు. మదనపల్లె టౌన్, రూరల్ మండలంలో నెలలో ఒకరోజు ఇంటింటికి కాయగూరలు పంపిస్తామని తెలిపారు. పేదలు ఎవరైనా సరే తమను సంప్ర దిస్తే తగిన సాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, దాదాపీర్, ఖాజాపీర్, ఇమ్రోజ్‌పీర్, మస్తాన్,సయ్యద్, ప్రసాద్, మస్తాన్, భానుమూర్తి,క్రిష్ణారెడ్డి, నారాయణ స్వామి, చంద్ర, గణేష్, వెంకటరమణ, ప్రశాంత్, గంగి రెడ్డి,సుధీర్,ఆది, నరసింహులు, రాణి, రత్నమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు. ప్రముఖుల ప్రశంసలు :కే.జే మండి యజమానులు ఖాజాపీర్, దాదా పీర్ చేపట్టిన సేవ ఎమ్మెల్యే నవాజ్ బాషా, మున్సిపల్ చైయిర్ పర్సన్ మనుజా, శ్రీకృష్ణ గ్రూప్స్ యజమాని శశిధర్ విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెట్ డాక్టర్ ఎన్.సేతు, సుధాకర్ రెడ్డి, టూ టౌన్ సిఐ మురళీకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ రామాంజనేయులు, పలువురు పట్టణ ప్రముఖులు ప్రశంసించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి కూరగాయలు వితరణ చేస్తూ వాహనాలను పంపించే సమయంలో హాజరు కావడం జరుగుతోంది.ఈ సందర్బంగా ఖాజాపీర్,దాదాపీర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**-విజేతలకు అభినందనలు**

**-ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ కె. శివప్రసాద రెడ్డి**



తిరుపతి, ఫిబ్రవరి 16, మనం న్యూస్: విద్యుత్ ఉద్యోగులు వివిధ క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకో వచ్చని ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ పేర్కొన్నారు. తిరుపతిలో ఈనెల 14వతేదీ నుంచి 16వతేదీ వరకు మూడు రోజులపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ ఇంటర్ సర్కిల్ ఉమెన్ గేమ్స్ కల్చరల్ కాంపిటీషన్స్ టోర్నమెంట్ 2022-23 గురువారం ముగిసింది. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ వివిధ పోటీల్లో విజేతలను అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినప్పటికీ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఉద్యోగులు ఉత్సాహంతో పోటీల్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విద్యుత్ సంస్థలకి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదే స్ఫూర్తితో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించాలని కోరారు. అంతకుముందు చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్ డి) డి.ఎస్. వర కుమార్ మాట్లాడుతూ వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఉద్యోగులు మానసిక ప్రశాంతతతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, జనరల్ మేనేజర్లు విఆర్కే రాజు, పద్మ, శోభా వాలెంటీనా, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎం. కృష్ణా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కె. వాసుదేవ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార వడివేలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాసురెడ్డి, సురేష్, రెడ్డెప్ప, సుబ్బారావు, స్పోర్ట్స్, గేమ్స్ కార్యదర్శి పురుషోత్తం, సాంస్కృతిక కార్యదర్శి ఎం. జయచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఓవరాల్ ఛాంపియన్ గా ఏపీ ట్రాన్స్ కో, విజయవాడ జట్టు....**

విజేతలకు డైరెక్టర్ కె. శివప్రసాద రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికల ప్రదానంతిరుపతిలో ఈనెల 14వతేదీ నుంచి మూడు రోజులపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ ఇంటర్ సర్కిల్ ఉమెన్ గేమ్స్ కల్చరల్ కాంపిటీషన్స్ టోర్నమెంట్ 2022-23లో ఓవరాల్ ఛాంపియన్ గా ఏపీ ట్రాన్స్ కో, విజయవాడ జట్టు నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ టి. భారతి (విద్యుత్ సౌదా, విజయవాడ), ఓవరాల్ చైర్మన్ ట్రోఫీవి ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ జట్టు దక్కించుకున్నారు. అలాగే ఈ టోర్నమెంట్ లో భాగంగా బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, టేబుల్ టెన్నిస్, షటిల్, చెస్, క్యారమ్స్, లాంగ్ జంప్, టగ్ ఆఫ్ వార్, పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఉద్యోగులు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఇక సాంస్కృతిక పోటీల్లో బెస్ట్ ప్లేలెట్ బృందంగా ఏపీ జెన్కో, లోయర్ సీలేరు జట్టు నిలిచింది.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం లక్ష 116 రూపాయలు



కాణిపాకం, ఫిబ్రవరి 16, మనం న్యూస్: శ్రీ స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం -1,00,116/- రూపాయలు, దాత - గోవిందు , పలమనేరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

## ఒకే రాతిలో కొలువై ఉన్న బ్రహ్మ విష్ణు మహేశ్వర!

**-పురాతన ప్రతిష్ట కలిగిన పుణ్య క్షేత్రం గుడిమల్లం**



రేణిగుంట, ఫిబ్రవరి 16, మనం ప్రతినిధి : సాక్షాత్తు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర ,సృష్టి,స్థితి, లయ కారకులుగా కొలువుదీరిన పురాతన శివాలయం గుడిమల్లంలో వెలసిన శ్రీ పరమేశ్వరం ఆలయం గుడిలోనీ మూలవిరాట్ దేవాలయంలో చాలా దిగువకు ఉండటం వల్ల ఈ గ్రామాన్ని గుడి పల్లంగా అని పిలిచే వారు అది మారుతూ మారుతూ గుడిమల్లం గా మార్పు చెందింది ఏర్పేడు మండలంలో స్వర్ణముఖి నది తీరానికి గుడిమల్యంలో ఈ ఆలయం ఉంది బ్రహ్మ యాక్షనిగా, విష్ణువు పరుశురామునీగా, శివుడు మానవ పురుషాంగం ఒకే శిలలో ఉండటం గజా పౌష్టి ఆకారంలో ఆలయ గర్భగుడి భారత ప్రాచీన సాంస్కృతికి అద్దం పట్టేటట్లు ఉంటుందిప్రతి 60 సంవత్సరాలు కు ఒక్క సారీ స్వర్ణముఖి నీరు అంతర్భాగంగాలో ఆలయంలో ప్రవేశించి మూలవిరాట్కు అభిషేకం చేస్తాయని అక్కడి స్థానికులు భక్తులు చెబుతారు మరి కొంతమంది కాశీ నుంచి గంగనీరు ఆలయానికి చేరుకుంటాయని మాట్లాడుతుంటారు ఆలయ నిర్మాణం క్రీస్తుపూర్వం 2060లో జరిగిందని ఈ ప్రాంత వాసులు అంటారు ఉత్తరాన పుణ్యకాలం నుంచి దక్షిణాన పుణ్యం కాలంలోకి సూర్య భగవానుని సమయం మారినప్పుడు సూర్యకిరణాలు నేరుగా మూలవిరాట్ ను తాకడం ఇక్కడి ప్రత్యేకత శ్రీ చక్రంపై కొలువుదీరిన ఆనందవల్లి మాతా (పార్వతి దేవి) దేవాలయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఉన్నాయి పురావస్తు శాఖ దేవాదాయ శాఖ సంయుక్తంగా ఈ దేవాలయ బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంతేకాకుండా పూజ నిత్య నైవేద్య సమర్పణ తదితర వ్యవహార నిర్వహణ కోసం చైర్మన్ మండలి సభ్యులు ప్రస్తుత చైర్మన్గా నరసింహా యాదవ్ బాధ్యతలను నిర్వహిస్తూ భక్తులకు అన్ని ఏర్పాట్లను అందిస్తున్నారు ఇందుకుగాను దర్శనం కొరకు వచ్చే భక్తులు ఎటువంటి అసంతృప్తి చెందకుండా ఆలయ కమిటీ వారి చేస్తున్నటువంటి సౌకర్యాలను భక్తులు గొప్పగా మాట్లాడుతుంటారు

## ఢిల్లీలో టీటీడీ శిల్ప కళాశాల విద్యార్థుల ఎగ్జిబిషన్

**- కలంకారిని రాష్ట్ర కళగా ప్రకటించేందుకు ప్రయత్నం**

**- జేఈవో సదా భార్గవి**



తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 16, మనం న్యూస్: టీటీడీ శిల్ప కళాశాల విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడం కోసం ఢిల్లీ లోని ఆర్ట్ గ్యాలరీలో వీరి ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయిస్తామని జేఈవో శ్రీమతి సదా భార్గవి చెప్పారు. కలంకారి కళను రాష్ట్ర కళ గా ప్రకటించేందుకు ప్రభుత్వాన్ని కోరే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఎస్వీ శిల్ప కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిల్పకళా ప్రదర్శన, అమ్మకాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి జేఈవో శ్రీమతి సదా భార్గవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎగ్జిబిషన్ ద్వారా కళాకారుల ప్రతిభ బయటి ప్రపంచానికి తెలియడంతో పాటు, కళాకారుల ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసుకునే అవకాశం కూడా లభిస్తుందన్నారు. 2020 ఫిబ్రవరి లో నిర్వహించిన తొలి ఎగ్జిబిషన్ కే 15 వేల మంది సందర్శకులు వచ్చారని ఆమె తెలిపారు. డాక్టర్, ఇంజినీరింగ్ మాత్రమే చదువులనే భ్రమ నుండి బయట పడి కళల అభ్యాసన కూడా గొప్ప చదువేననే వాస్తవం ప్రజలు గ్రహించాలని ఆమె కోరారు. ఇలాంటి సాంప్రదాయ కళల పోషణకు టీటీడీ ఎప్పుడూ ముందుంటుందని జేఈవో వివరించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఎగ్జిబిషన్ లో 6503 మంది పాల్గొన్నారని ఆమె తెలిపారు. దీనికి కొనసాగింపుగా ఆగస్టు లో వర్క్ షాప్, నవంబరులో మరో ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. శిల్ప కళాశాల విద్యార్థులకు ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు, 3డి కంప్యూటర్ లో కూడా శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఆసక్తి ఉన్న వారి కోసం సాయంత్రం కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. టీటీడీ శిల్ప కళాశాల దేశానికే రోల్ మోడల్ గా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. డిఈవో భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు శిల్పకళా ప్రదర్శన వల్ల తమకు లభించిన ధీమా, అను భూతులను వివరించారు.కళాకారులు మునిరత్నం, శ్రీమతి గాయత్రి దేవి, కుమారి లావణ్య,మునుస్వామి, కళాశాల తొలి బ్యాచ్ విద్యార్థి అమరలింగా చారిని జేఈవో శాలువతో సత్కరించారు.

## వైసీపీ నేత మృతికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంతాపం



పాకాల, ఫిబ్రవరి 16, మనం న్యూస్ : చంద్రగిరి నియోజక వర్గం పాకాల మండలం పెద్దబయన పల్లి పంచాయతీ దాసార్ల పల్లికి చెందిన వైసీపీ నేత కత్తి ఉమా కాంత్ రెడ్డి బుధవారం ఆకస్మిక మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం ఆ గ్రామానికి చేరుకుని ఉమ కాంత్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీ-సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి


-ఈ-క్రాప్ బుకింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలి

-అమూల్ కు పాల సేకరణ పక్కాగా జరగాలి

-ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 16, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అన్ని జిల్లా ల కలెక్టర్లు, జేసిలకు సూచించారు.గురువారం వెలగపూడి సచివాలయం నుంచి టాప్ ఫోర్ ప్రియరిటీ సర్వీస్, స్పందన, హౌసింగ్, రీ-సర్వే అగ్రికల్చర్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతోరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ ఓ సత్యనారాయణ, డిపిఓ ధనలక్ష్మి, హౌసింగ్ పిడి శివయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ జయరాజు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి మాట్లాడుతూ....జిల్లాలో సర్వే టీం గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. రీ సర్వేకు సంబంధించిన ప్రతి పని జాగ్రత్తగా పరిశీలించి చేయాలన్నారు. రీ సర్వే ద్వారా భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని, ఈ దిశగా అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. సర్వే లో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలన్నారు.రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఎదుర్కొన్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని మరింత మెరుగ్గా రీ సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. అన్ని జిల్లాలో 2022 -23 రబీ ఈ క్రాప్ బుకింగ్ నూరు శాతం పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.ఈ క్రాప్ బుకింగ్ ద్వారా ప్రొక్యూర్మెంట్, ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ క్రాప్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులు ఏ పంట సాగు చేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు, తదితర అన్ని రకాల పంటల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఆర్బికేల ద్వారా రైతులకు కావాల్సిన సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు అందించి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాడి రైతులు జగనన్న పాలవెల్లువ అమూల్ కేంద్రాలకు పాలు పోసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి పాడి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇల్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు పేమెంట్ ఢిలే లేకుండా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రోజురోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లే అవుట్ లలో నీటి సౌకర్యం, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలన్నారు.ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద జిల్లాలలో మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులందరూ చర్యలు చేపట్టాలన్నారు. పీఎంఏవై గ్రామీణ్ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని స్పందన అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ...అన్నమయ్య జిల్లాలోని రీ సర్వేకు సంబంధించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి గడువులోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. తాహసిల్దార్లు, ఆర్డీవోలు వారానికి ఒకరోజు రీసర్వే జరుగుతున్న గ్రామాలను తప్పకుండా సందర్శించాలన్నారు.ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే గ్రామాలలో రైతులందరికీ నోటీసులు జారీ చేసి సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 2022-23 రబీ ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా రైతులకు ప్రొక్యూర్మెంట్, ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతోందని, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులు ఏ పంట సాగు చేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు తదితర అన్ని రకాల వివరాలను పకడ్బందీగా వంద శాతం నమోదు చేయాలన్నారు. జిల్లాలో అమూల్ కు పాల సేకరణ పక్కాగా జరగాలన్నారు. పాల సేకరణ కొరకు అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో జగనన్న పాలవెల్లువ ప్రాముఖ్యతను పాడి రైతులకు తెలియజేసి అమూల్ కు పాలు పోసే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు సంబంధిత హౌసింగ్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.ఇళ్ల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్గా తీసుకుని లేఅవుట్ వారీగా ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని అధికారులను ఆదేశించారు. పీఎంఏవై గ్రామీణ్ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు. అధికారులు స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. స్పందన ఆర్జీలను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు.

## మామిడి, జామ తోట దగ్ధం.. 3 లక్షలు నష్టం



ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి16 మనం న్యూస్: మండలంలోని ఆకుతోటి పల్లి వద్ద గురువారం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డికి నిప్పు అంటించడంతో అది పాకకుంటూ వచ్చి ఓడి చెరువు గ్రామానికి చెందిన కే మనోహర్ మామిడి జామ తోట అగ్నిప్రమాద గురైంది. బాధితుడు మనోహర్ తెలిపిన మేరకు తాము ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా మామిడి .. జామ అల్లనేరేడు తోట అగ్నిప్రమాద గురైందన్నారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఎండు గెడ్డికి అగ్గి పెట్టడంతో అగ్గి వ్యాపించి 100 జామ 50 మామిడి 60 అల్లం నేరేడు చెట్లు తో పాటు డ్రిప్పు. స్పింకర్లు. పైపులు. పూర్తిగా కాలిపోయి మూడు లక్షల నష్టం జరిగిందని తెలిపారు. జరిగిన విషయాన్ని కదిరి ఫైర్ స్టేషన్ ఫోన్ చేయగా సిబ్బంది సకాలంలోకి చేరుకొని అగ్నిప్రమాదం నివారించింది అన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణదేవరాయ విగ్రహావిష్కరణ

## పెద్ద ఎత్తున పాల్గొన్న బలిజ కులస్తులు



సోమందపల్లి మనం న్యూస్: మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామ ప్రజలు కృష్ణదేవరాయల విగ్రహానికి కలిశాలు మోసి పూజలు నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణకు అనంతపురం నగరానికి చెందిన రాష్ట్ర అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరణ కావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగువారి ఔన్నత్యాన్ని దశవిదల వ్యాప్తి చేశాడని కలలు, సాహిత్యాన్ని, అభివృద్ధి చేశాడని కృష్ణదేవరాయల వారి వంశస్థులు కొన్ని రోజులు పెనుకొండ పట్టణాన్ని రాజధాని చేసుకొని పరిపాలన చేయడం జరిగిందని పెనుకొండ నియోజకవర్గంలో ఒక చిన్న గ్రామమైన ఈ గుడిపల్లి గ్రామంలో కృష్ణదేవరాయల వారి విగ్రహావిష్కరణ చేయడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. స్థానిక బలిజలంతా ఐకమత్యంతో మెలిగి ఒకరికి ఒకరు సహాయ సహకార అందిస్తూ ఆర్థిక, సామూహిక, రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలని తెలిపారు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బలిజలు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు గుడిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.'

## మొక్కజొన్నకు కత్తిరి పురుగు నివారణ పై అవగాహన



ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి16 మనం న్యూస్: ఇటీవల కాలంలో మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశిస్తుందని దీనికి రైతులు ఎప్పటికప్పుడు నివారణ చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ పేర్కొన్నారు .గురువారం మండలంలోని కుసుమారుపల్లిలో ఆయన పంటలను పరిశీలించారు. మొక్కజొన్న సాగు చేసిన రైతు నారాయణ.. రాజు తదితర వారి పంట పొలాలను ఆయన పరిశీలించి కత్తెర పురుగు నివారణ చేపట్టాలని కోరారు...రెండు కేజీలు బెల్లం ను మూడు లిటరల్ల నీటిలో కలిపి వాటిని 10 కిలోల తవుడు కలిపి 24 గంటల నానబెట్టి అనంతరం 100 గ్రాముల లార్విన్ అందులో కలిపి చిన్న చిన్న ఉంటలుగా తయారుచేసి వాటిని మొ క్కజొన్న కంకుల సుడిలో చల్లాలన్నారు. వ్యవసాయ అధికారితో పాటు వీఏఏ పవన్ కుమార్ రైతులు ఈశ్వరయ్య రామంజి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముప్పు తిప్పలు

కూడేరు మనం న్యూస్16: మండల పరిధిలోని మరుట్ల సచివాలయం గత పదిరోజులుగా అంధకారంలో ఉంది.వివరాల్లోకి వెళితే గత 13రోజులుగా సచివాలయం లో నెట్వర్క్ సిగ్నల్స్ రావటం లేదు.దీనివలన ఈ సచివాలయం పరిధిలో ఉన్న నాలుగు గ్రామాలు ప్రజలు ముప్ప తిప్పలు పడుతున్నారు.వీరికి సమాధానం చెప్పలేక సచివాలయం సిబ్బంది మండల ఎంపిడిఓ కి నెట్వర్క్ సిగ్నల్స్ పనిచేయటం లేదని వ్రాత పూర్వకంగా వారం రోజుల క్రితం నివేదించారు.ఐనప్పటికీ ఎంపిడిఓ దీనిమీద స్పందించి మరమ్మత్తులు చేయించడం లో విఫలమయ్యారు.దీనివల్ల సచివాలయం సిబ్బంది సచివాలయం సేవల కొరకు వచ్చే రైతులకు సమాధానం చెప్పలేక సచివాలయానికి తాళాలు వేసే పరిస్తితి వచ్చింది ఇక నైనా స్పందించి త్వరితగతిన సచివాలయం లో నెట్వర్క్ సేవలు పురుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.


## ఘనంగా కాశీ విశ్వనాథ స్వామి గ్రామోత్సవ వేడుకలు



దర్మవరం. ఫిబ్రవరి 16 మనం న్యూస్ : పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథ స్వామి గ్రామోత్సవం గురువారం సాయంత్రం పట్టణంలో ఘనంగా జరిగింది. శివానగర్ లోని కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో బుధ, గురు వారాల్లో ఉత్సవాలు జరిగాయి. మొదటి రోజు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంతో పాటు, అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది.రెండవ రోజు గురువారం సాయంత్రం పార్వతీ పరమేశ్వరులను ప్రత్యేకంగా అలంకరించ బడిన వాహనంలో గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పాలక వర్గం,శివదీక్ష మాలధారణ కమిటీ, కల్యాణోత్సవ ఉభయ దాతల ఆధ్వర్యంలో వేదపండితుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## బళ్లారిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించాలి

కర్ణాటక జన సైన్య వినతి



బళ్లారి మనం ప్రతినిధి: బళ్లారి నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రారంభించేందుకుచర్యలు తీసుకోవాలని, కర్ణాటక జన సైన్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధికారికిగురువారం. వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం సంస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, కే ఎర్రి స్వామి మాట్లాడుతూ, బళ్ళారి నగరంలోకరెంటు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ కళాశాలలుఉన్నట్టు, పేద విద్యార్థులు చదువుకునేది కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను బళ్లారిలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం వద్ద ఉన్న కేఎంఆర్ఈసినిధులు ఈ ప్రాంతంలో విద్యా సేవల కోసం వినియోగించే వచ్చున్నారు. అంతే కాకుండా ఈ ప్రాంతంలోసహజ వనరుల సంపదలు ఉన్న కారణంగా పళ్ళు పరిశ్రమలను స్థాపించి యువతకు విద్యతోపాటు ఉద్యోగం కూడా కల్పించవచ్చున్నారు. గతంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన ఎంపీ ప్రకాష్ కృషి వల్ల అఖండ బళ్ళారి జిల్లాలోని హువినహడగ లి, పట్టణంలో ఏర్పాటయిందని, కానీ అఖండ బళ్ళారి లోని హోస్పేట విజయనగరం జిల్లాగా మారిన తర్వాతఆ జిల్లాలోకి ఇంజనీరింగ్ కళాశాల మారిందన్నారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పడ్డ బళ్లారి జిల్లాలో ఎక్కడ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేనందువల్ల, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నట్టు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇక్కడ ఇంజనీర్ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగాసంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,బి. వన్నూరప్ప, ఉత్తర కర్ణాటక విభాగం ఉపాధ్యక్షుడు ఫయాజ్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీల్,లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీనివాసులు రెడ్డి అక్రమ అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నాం

టీడీపీ నేత చమర్తి జగన్ రాజు



ఒంటిమిట్ట, ఫిబ్రవరి 16, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోనితెలుగుదేశం ఒంటిమిట్ట మండలం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డిని, మరియు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ,సీనియర్ నాయకులు భూమిరెడ్డి రామ గోపాల రెడ్డిని అక్రమ అరెస్ట్ దుర్మార్గమైన పిరికిపంద చర్య అని ప్రముఖ విద్యావేత్త,రాజంపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు అన్నారు. ఈ అక్రమ అరెస్ట్ కు వ్యతిరేఖంగా సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు , ఒంటిమిట్ట సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య టీడీపీ శ్రేణులతో కలసి పోలీస్ లకు వ్యతిరేఖంగా నిరసన తెలిపారు జగన్ రాజు మాట్లాడుతూ... మంత్రి విసిరిన సవాల్ ను స్వీకరించి టీడీపీ నాయకులు కడప నడిబొడ్డుకి చర్చ కు వస్తే.. అక్రమంగా కడప లో అరెస్ట్ చేసి, ఒంటిమిట్ట టీటీడీ కళ్యాణమండపం లో అక్రమంగా, అమానుషంగా నిర్బంధించడం తగదు అని అన్నారు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పుడుతున్న అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోకమానదు అన్నారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలను మానుకొని,గాడి తప్పిన వ్యవస్థను గాడిలో పెట్టుకోమని అధికార పార్టీ నాయకులకు హితబోధ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కడప రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి హరిప్రసాద్, రాష్ట్ర కల్లు గీత కార్మీక మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య,మండల పార్టీ మాజీ అధ్యక్షులు మామిడి శ్రీనివాసులు,హరినాధ రెడ్డి,శివారెడ్డి, షేక్ రంతు, బొడ్డిచెర్ల శ్రీనివాసులు, మల్లికార్జున,సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యంపై ప్రజలకు మరింత నమ్మకం కల్పించాలి

-సాధారణ వ్యక్తి వలే ప్రభుత్వాసుపత్రిలో

వైద్య పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 16, మనం న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రులలో అందు బాటులో ఉన్న ఆధునిక వసతులతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందించి మరింత నమ్మకాన్ని కల్పించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం సాయంత్రం రాయచోటి ప్రభుత్వాసు పత్రిలో సాధారణ వ్యక్తి వలే వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష ఆస్పత్రి కమిటీ ప్రధాన సభ్యులు మహమ్మద్ ఖాన్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వార్డులలో చికిత్సలు పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు అనంతరం శ్రీకాంత్ రెడ్డి తానే సొంతంగా బిపి తో పాటు రక్త పరీక్షలు కూడా చేయించుకున్నారు.ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కు దగ్గు, జలుబు, జ్వరం వుండటంతో ఓ సాధారణ వ్యక్తి లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యుల లతో పరిక్షలు, చికిత్స చేయించుకోని కార్పొరేట్ ఆసుపత్రులకు మొగ్గుతున్న రోగులకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడ వైఎస్ జగన్ పాలనతో అందుతుందని రుజువు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో రోజు రోజుకు ఓ పి పెరుగుతోందన్నారు. ఏప్రిల్ కల్లా వంద పడకల ఆసుపత్రి భవనాల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు.దీంతో ఈ ప్రాంత వాసులకు మరింత మెరుగ్గా వైద్య సౌకర్యాలు అందుతాయన్నారు

## నూతన దంపతుల వివాహానికి హాజరైన బోయ గిరిజమ్మ ప్రణయ్ రెడ్డి



కూడేరు మనం న్యూస్ 16: మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో తోపుదెర్తి సంగన్న కుమారుని వివాహానికి ముఖ్య అతిథులుగా బోయ గిరిజమ్మ,వైఎస్సార్సీపీ యువ నేత ప్రణయ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కూడేరు వైస్ ఎంపీపీదేవాంజినేయులు సర్పంచ్ రామాంజినేయులు గ్రామ కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి ప్రచార కరపత్రాల విడుదల




చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 16 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచార కరపత్రాలను చెన్నేకొత్తపల్లి మండలం,మేడాపురం మేజర్ పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, సత్యసాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రామగిరి మండల మాజీ ఎంపీపీ బడముద్దల రంగయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, టిడిపి హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, టీఎన్ఎస్ఎఫ్ భార్గవ, బీసీ సెల్ అధికార ప్రతినిధి యజ్జె శంకర్, కనుముక్కల రమణ, మేడాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి సమేత వీరభద్రాయా ప్రజలందరినీ చల్లంగా చూడు స్వామీ

-వీరభద్రుని బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి, ఫిబ్రవరి 16, మనం న్యూస్ : దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటి వీరభద్రుని బ్రహ్మోత్సవాలలో గురువారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి రె విజయ,మున్సిపల్ వైస్ చైర్మన్ దశరధ రామి రెడ్డి,జూ రమణా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వీరభద్రస్వామి ,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు గావించారు.

**లోక కళ్యాణం కోసం వీరభద్రుని కళ్యాణం...**

స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు జరిగిన వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో స్వామి అమ్మవార్లకు శ్రీకాంత్ రెడ్డి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. నందులమఠం శశిభూషణ సిద్ధాంతిగారి ఆచార్యత్వమున శ్రీకాంత్ రెడ్డి ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సంధర్బంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు జరుగుతుండడం హర్షణీయమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ అర్చకులకు,ఋత్వికులకు దీక్షా వస్త్రాలు అందించిన శ్రీకాంత్ రెడ్డి వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు,ఋత్వికులకు దీక్షా వస్త్రాలు అందచేశారు.స్వామి వారి సేవ చేసుకోవడం పూర్వ జన్మల పుణ్యఫలం అని అన్నారు.

**బ్రహ్మోత్సవాలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆరా..**

ఈనెల 15 నుండి ప్రారంభమైన వీరభద్రుని బ్రహ్మోత్సవాలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆరాతీశారు.అధికారులు, దాతలు, భక్తుల సహకారంతో బ్రహోత్సవాలను విజయవంతం చేద్దామన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్లు దశరథ రామి రెడ్డి, ఫయాజుర్ రెహమాన్,కలెక్టర్ గిరీష సతీమణి స్నేహశ్రీ, డి ఆర్ ఓసత్యనారాయణ సతీమణి నాగహరిప్రియ, డి ఎస్ పి శ్రీధర్ సతీమణి సుమలత,జిల్లా దేవాదాయ శాఖాధికారి విశ్వనాధ్, హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, ఫయాజ్ అహమ్మద్, ఉమాపతి రెడ్డి, ఆలయ ఈఓ రమణా రెడ్డి, కమిటీ సభ్యులు సురేష్, నాగభూషణం, రత్నాకర్ రెడ్డి, ప్రత్యేక కమిటీ శివ చరణ్, లక్ష్మీ వెంకట ప్రసాద్,మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం మండలంలో పాఠశాలలను సందర్శించిన నైజీరియన్ బృందం




మైలవరం, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా , మైలవరం మండలంలోని కొత్త చంద్రగూడెం గ్రామంలో ఎంపీపీ పాఠశాలను వెల్వడంలోని సీఎస్ఐ పాఠశాలను నైజీరియన్ విద్యాశాఖ బృందం సందర్శించారు, టీచర్ రైట్ లెవెల్ కార్యక్రమంలో భాగంగా మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు లెక్కలు, తెలుగు సబ్జెక్టులు నేర్పించేందుకు నైజీరియన్ విద్యాశాఖ బృందం అన్ని మండలాలలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే ఏడుగురితో కూడిన ఈ బృందం కొత్త చంద్రగూడెంలోని ఎంపీపీ పాఠశాలను వెల్వడంలోని సిఎస్ఐ పాఠశాలను సందర్శించారు. టీచర్ రైట్ లెవెల్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లెక్కలు తెలుగు భాషల్లో బేసిక్స్ ప్రావీణ్యత సాధించేలా చేయడమే ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమం అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న సంగతి తెలిసిందే నైజీరియన్ బృందం పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మమేకమై కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు.

## ముమ్మరంగా తోలుకోడు అభివృద్ధి పనులు



మైలవరం, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): మైలవరం మండలం తోలుకోడు గ్రామంలో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో ముమ్మరంగ సాగుతున్న తోలుకోడు అభివృద్ధి పనులు పూర్తిచేసి తన వంతు అందరికీ పనులు చేస్తానని గ్రామ సర్పంచ్ ఓబుల్ రెడ్డి దుర్గారెడ్డి స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ కుటుంబాలలో ఒక పెద్దగా ముందుంటాను అని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బుర్రి ప్రతాప్, కర్రీ సునీల్ , గోళ్ళ నాగరాజు, గొల్ల వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి సాంబశివరెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## రక్తపోటు, డయాబెటీస్ వ్యాధిగ్రస్తులకొరకు ప్రత్యేక వైద్యశిబిరం




గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): పెదవలస పి హెచ్ సి పధిలో గల చాపరాతిపాలెం గ్రామంలో రక్త పోటు మరియు డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ వైద్యాధికారి కోమలి తెలిపారు. గతంలో ఈ గ్రామంలో 104 వాహనం ద్వారా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులు సరఫరా చేయడం జరిగేది.ప్రస్తుతం ఈ క్యాంపు లేని కారణంగా వారి కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సుమారు 20 మంది రక్తపోటు రోగులు 15 మంది షుగర్ వ్యాధిగ్రస్తులకి నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరిగిందనీ , మొత్తం80 ఓ పి లు రాగ పాజిటివ్ కేసులు లేవన్నారు . కాచి చల్లార్చిన నీరు త్రాగమని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోమని వారికి ఆరోగ్య విద్యా బోధన చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ కోమలి తో పాటు శ్రీనివాసరావు హెల్త్ ఎడ్యుకేటర్, మంగ, వరలక్ష్మి ఎ ఎన్ ఎం లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌బిఆర్‌సిఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ముగిసిన వెబ్ డెవలప్మెంట్ వర్క్ షాప్

మైలవరం, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు యల్.బి.ఆర్.సి.ఈ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గత పది రోజులుగా వెబ్ డెవలప్మెంట్ (బ్యాంకేడ్ టెక్నాలజీస్ ), ఐటి వర్క్ షాప్ (పవర్ ఆఫ్ ప్రోగ్రామింగ్ ఫర్ సాల్వింగ్ రియల్ వరల్ ప్రాబ్లెమ్స్) శుక్రవారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్.కె.అప్పారావు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ లో విద్యార్థులకు వెబ్ కి సంబంధించిన వెబ్ సైట్ ని ఎలా డిజైన్ చేయాలి దానికి అనుగుణంగా కావాల్సిన సాంకేతికతలైన రియాక్టు జెయస్ , నోడ్ జెయస్ , ఎక్స్‌ప్రెస్ జెయస్ , మాంగోడిబి అనే డేటాబేస్ ను ట్రైనర్ జగదీష్ , సాఫ్ట్ వేర్, విప్రో టెక్నాలజీస్ వారు శిక్షణ ఇచ్చారని ప్రిన్సిపాల్ తెలియచేసారు .అలాగే వారి వెబ్ సైట్ లను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు . అనంతరం ఐటి విభాగాధిపతి బి.శ్రీనివాస రావు మాట్లాడుతూ కంపనీలు తమ వ్యాపారం కోసం స్పష్టమైన బ్రాండ్లను, ఉత్పత్తులను కస్టమర్లకు చూపించడానికి కంపెనీ విధి విధానాలను నిర్వహించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా డిజిటల్ మార్కెటింగ్ వ్యూహం, ఆటోమేషన్ పనితీరు , ఈ మెయిల్ మార్కెటింగ్ యొక్క ప్రాముఖ్యతని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వీఆర్వో, పంచాయితీ సెక్రటరీలకు సమావేశం నిర్వహించిన ఎంపీడీవో



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): మండల కార్యాలయంలో తహశీల్దార్ రాజ్ కుమార్, ఈఓఅర్డీ పాపారావుల సమక్షంలో గురువారం మండలంలోని అందరు విఆర్వో లకు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడివో ఉమామేశ్వరరావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎం ఎల్ సి ఎన్నికలు కోడ్ వచ్చిన కారణంగా అందరూ మోడల్ కండాక్ట్ ఆఫ్ కోడ్ నీ పాటించాలని, ఎక్కడైనా పోస్టల్స్, వాల్ పెయింట్స్ ఉంటే వాటిని తొలగించాలని, జాతీయ నాయకులు తప్ప ఇతర రాజకీయ నాయకులు విగ్రహాలు ఉంటే వాటికి ముసుగులు వేయాలని సూచించారు.

### ఆదర్శవంతమైన పరిపాలనతో ..

# సగర్వంగా ప్రజల ముందుకు వెళుతున్నాం

- ఎమ్మెల్యే మొండితోక



కంచికచర్ల, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పరిపాలనతో ప్రజల ముందుకు సగర్వంగా వెళుతున్నామని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు చెప్పారు. మండల పరిధిలోని పరిటాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఉదయం ఎమ్మెల్యే మొండితోక స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొండితోక మాట్లాడుతూ ,గత పాలకులు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి మోసం చేస్తే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఆ వివరాలతో ప్రజల ముందుకు సగర్వంగా వస్తున్నామన్నారు. గతంలో ఏ పాలకులు మీ కుటుంబానికి మేము చేసిన సాయం ఇది అని కరపత్రాలు ముద్రించి ఇచ్చిన దాఖలాలు లేవని -ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం మేము చేస్తున్న మంచిని -అందిస్తున్న పాలనను తెలిసేలా ప్రతి ఏటా కరపత్రాలు ముద్రించి మరీ ప్రజల ముందుకు పంపుతున్నారని తెలిపారు ,సంక్షేమ పథకాలు మాత్రమే కాదని అభివృద్ధి కూడా చేసి చూపుతున్నామని చెప్పారు. అభివృద్ధి- సంక్షేమమే ఎజెండాగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు.మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల కోసం పరితపించే జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జోష్న, జెడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్, నాయకులు చింతా రవీంద్ర, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించూ మించకపో..నే ప్రేమిస్తూనే ఉంటా..!!





- వన్ సైడ్ లవ్ కవితలకు యువ రచయిత అవార్డు
- మిట్స్ ప్రొఫెసర్ కు అభినందనలు

కురబలకోట, ఫిబ్రవరి 16, మనం న్యూస్: నువ్వు చూడూ చూడకపో..నే చూస్తూనే ఉంటా.. ప్రేమించు మించకపో నే ప్రేమిస్తూనే ఉంటా.. అనే పాట వినని యువత అరుదు. ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే. మాటల్లో చెప్పలేము. మనిషై పుట్టిన వాడు జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ప్రేమలో పడక తప్పదు. ప్రేమలో పడని వారు అరుదు. వివిధ కారణాల వల్ల బయటకు చెప్పుకో లేకపోయినా మనసులోనైనా ఎవరినో ఒకరిని ప్రేమించే ఉంటారు. ప్రేమించడానికి మనస్సుంటే చాలు. వయస్సుతో అసలు పనే లేదు. కొందరివి పరస్పరం ఇష్టపడే ప్రేమలు. మరికొన్ని ప్రాణానికి ప్రాణం ఇచ్చే ప్రేమలు. ఇంకొన్ని వన్ సైడ్ లవ్ లు గా ఉంటాయి. వన్ సైడ్ లవర్ల బాధ వేదన, వర్ణణ, విరహం అంతా ఇంతా కాదు. అది అనుభవించిన వారికే తెలుస్తుంది. వారి గోడు మాటల్లో ము. ఇలాంటి వారి బాధ వేదనను 'తనేగా ప్రాణం' అనే పుస్తకంలో కవితల రూపంలో అందించారు కుంట ముక్కల మంజు ప్రీతం ఇతను మదనపల్లె దగ్గర అంగళ్లలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సీఎస్సీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఈ పుస్తకంలోని కవితలు చూస్తే..ఓ అబ్బాయి మరో అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆ విషయాన్ని ప్రియురాలితో చెప్పుకోలేక మనో సంఘర్షనకు గురవుతాడు. ఎంతగానో లోలోన కుమిలి పోతూ సతమతమవుతుంటాడు. తన ప్రేమను ఎలా చెప్పాలోనని పదేపదే మదన పడుతూ చెప్పుకోలేని బాధను అనుభవిస్తుంటాడు. ఇలా ప్రియురాలి పట్ల ఏర్పడిన బావోద్వేగాలు, మానసిక సంఘర్షనలను ఊహించి కవితలుగా రాశారు. 'తనేగా ప్రాణం' అనే ఈ పుస్తకం రాసినందుకు మదనపల్లె ప్రజా చైతన్య స్రవంతి వారు ఇతనికి యువ రచయిత అవార్డు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్. విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ల, ప్రిన్సిపాల్ యువరాజ్ గురువారం అభినందించారు. రచయిత మంజు ప్రీతం మాట్లాడుతూ 60 పేజీలతో 55 కవితలు రాసినట్లు తెలిపారు. ప్రేమలో ఎప్పటికైనా నిరీక్షణ ఫలిస్తుందన్న ఆశతో ఎదురు చూస్తూ ప్రేమ ఎంత గొప్పదో ఈ కవితల రూపంలో రాసినట్లు వెల్లడించారు. ఇది అమెజాన్ లో కూడా లభ్యమవుతోంది.

## వినియోగదారుల హక్కు... తెలుసుకోండి ఇలా



మైలవరం, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): ఈ ఔట్లెట్ ద్వారా మీకు సేవలు అందించడానికి మేము గర్వపడుతున్నాము అంటున్నారు. బుడ్డపాటి దాసు (హ్యూమన్ రైట్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్) ఈ ఔట్లెట్ ద్వారా మీకు సేవలు అందించడానికి మేము గర్వపడుతున్నాము, మా రిటైర్ అవుట్లెట్ నందు మీరు సాధ్యమైనంత అత్యంత నాణ్యత మరియు ఎక్కువ సేవలు పొందగలరు, మీరు స్వయంగా ఈ క్రింది వాటిని పరిశీలిస్తే మేము మరింత సంతోషిస్తాం , మేము మీకు మరింత నాణ్యమైన సేవలు అందించటానికి మాకు ప్రోత్సాహకరంగా ఉంటుంది . 000ఉందో లేదో పరిశీలించండి, 999 ఆఖరి మీటర్ రీడింగ్ కూడా గమనించండి. ఏబిసి నగదు రసీదును పొందండి , ఫిల్టర్ పేపర్ ద్వారా పెట్రోలు పరిశీలించండి. ఫిల్టర్ పేపర్ పై కొన్ని చుక్కలు పెట్రోలు వేయండి అది ఆరేదాకా వేచి చూడండి , పేపర్ మీద ఎటువంటి మరకలు లేకుండా పెట్రోల్ ఆవిరి అయిపోతుంది .పెట్రోల్ మరియు డీజిల్ యొక్క సాంద్రత పరీక్షించండి 500 మిల్లి లీ గాజు జారులో కొంత పెట్రోల్ లేదా డీజిల్ తీసుకోండి హైడ్రోమీటర్ సహాయంతో దాని యొక్క టెంపరేచర్ను పరీక్షించి వాటిని రికార్డు చేయండి, ఏ ఎస్ టి ఎం టేబుల్ 53 బి సహాయంతో సాంద్రతను 15 సెంటీగ్రేడ్ 0 డిగ్రీ సెల్సియస్ కు మార్చండి, ఇప్పుడు రికార్డు చేసిన సాంద్రతను దీనితో సరిచేసి చూడండి. వాటి మధ్య వ్యత్యాసం -3 జీరో కేజీ క్యూమీను మించరాదు, పెట్రోల్ లేదా డీజిల్ యొక్క కొలతలను పరీక్షించండి . పెట్రోల్ లేదా డీజిల్ యొక్క కొలతలు మీ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన 5 లీటర్ల జార్ తో పరీక్షించండి ప్రతి ఐదు లీటర్లకు 2.5 మిల్లీలీటర్ల వ్యత్యాసం మించరాదు. అవుట్లెట్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఉచిత గాలి, త్రాగునీరు, రేడియేటర్ కొరకు మీకు నీరు, ప్రమాద చికిత్స బాక్స్, పరిశుభ్రత అయినా టాయిలెట్స్, పబ్లిక్ టెలిఫోన్ సౌకర్యం , పని చేయు వేళలు పెట్రోల్ డీజిల్, ఏ విధమైన ఇతర సదుపాయాలు పట్ల ఏమైనా ఫిర్యాదులు సలహాలు ఉన్నట్లయితే ఫిర్యాదు సలహాల పుస్తకం అడిగి పొందుపరచండి. ఎటువంటి సలహాలు ఫిర్యాదులైన దయచేసి ఈ క్రింద నెంబర్ కు కాల్ చేయండి. టోల్ ఫ్రీ నెంబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1 5 2 3 3 /1 8 0 0 2 3 3 5 5 ఫిర్యాదు చేయండి. అని బొడ్డపాటి దాస్ హ్యూమన్ రైట్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ ప్రజలకు వివరించారు.

## నాగబాబుకే ఎమ్మెల్సీ అవకాశం



పాలకొల్లు, ఫిబ్రవరి 16, మనం ప్రతినిధి: పాలకొల్లు నియోజకవర్గం లో ఎమ్మెల్సీ పదవి కోసం ఆశావహులైన మాజీ జడ్పీ చైర్మన్ మేకా శేషుబాబు, వైఎస్ఆర్సిపి నేత గుణ్ణం నాగబాబు లలో ఎవరిని వరుస్తుందనేది, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు ఎవరికి దక్కుతాయ్ అనేది జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగును ఉండటంతో ఎమ్మెల్సీ పదవి ఎవరికి దక్కుతుందనేది హాట్ టాపిక్ గా మారింది. నాగ బాబు కే అవకాశం కల్పించాలని అధిష్టానం భావించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న కౌరు శ్రీనివాస్ శెట్టిబలిజ సామాజిక వర్గంకు చెందినవారు కావడం తెలిసిందే. అంటే బీసీ సామాజిక వర్గం కవర్ అయినట్లే భావించి నట్లు తెలిసింది. ఇక నాగబాబు విషయానికి వస్తే కాపు సామాజిక వర్గం కావడంతో ఈ ఈ సామాజిక వర్గానికి అత్యధిక ఓటర్లు ఉండడంతో నాగబాబుకి అవకాశం ఇస్తే ఆ సామాజిక వర్గానికి కూడా ప్రాధాన్యమిచ్చినట్లు అవు తుందని దీంతో ఆ సామాజిక వర్గం ఓటర్లు వైఎస్ఆర్ సీపీకి కలిసి వస్తారని వ్యూహంతో కూడా వైయస్సార్ సిపి అధిష్టానం పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, మంత్రి కారుమూరీ నాగేశ్వరావు ఆశీస్సులు కూడా నాగబాబు కు మెండుగా ఉన్నట్లు తెల్సింది. అయితే జనసేన పార్టీలోకి వెళ్లి తిరిగి వచ్చిన వారికి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టడం సమంజసం కాదని, పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించిన తనకు ఇవ్వకపోవడం అన్యాయమని ఇదే గనుక జరిగితే శేషుబాబు ఎమ్మెల్సీ పదవకి గాని, ఎమ్మెల్యే అభ్యర్థిగాను అవసరమైతే ఇండిపెండెంట్గా నామినేషన్లు వేస్తారని కొందరు వైఎస్ఆర్సిపి నాయకులు వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ చివరగా ఎమ్మెల్సీ అవకాశం నాగబాబు కే ఖరారు చేస్తారని, నాగబాబు ఇప్పటికే నామినేషన్ వేయడానికి కూడా సిద్దమైనట్లు సమాచారం.

## శిథిలావస్థలో బోడిగపుట్టు జీపీఎస్ పాఠశాల

- ఈ పాఠశాలకు నాడు నేడు వర్తించదా..?
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు శాంతకుమారి



డుంబ్రిగుడ / హుకుంపేట, ఫిబ్రవరి16, మనం న్యూస్: శిథిలావస్థలో బోడిగపుట్టు జిపిఎస్ పాఠశాల ఉందని ఈ పాఠశాలకు నాడు నేడు వర్తించదా..? అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు శాంతకుమారి ప్రభుత్వానికి ప్రశ్నించారు. హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ బోడిగపుట్టు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగం చైర్మన్ పాచిపెంట శాంతకుమారి గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్కూల్ భవనం పరిశీలించగా పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని వర్షం పడితే నీళ్లు కరిపోవడం వల్ల విద్యార్థుల చదువుకు చాలా ఆటంకం కలుగుతుందన్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందో అర్థం కావటం లేదని, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు భయ భ్రాంతులకు గురి అవుతున్నారని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలకు నాడు నేడు అని పేరు పెట్టడం జరిగిందని అయితే ఈ పాఠశాలకు ఏమి చేసినట్టు కనిపించట్లేదన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ పాఠశాలకు నూతన భవనం తక్షణమే ఏర్పాటు చేసి గిరిజన ఆదివాసీ విద్యార్థులకు విద్యాభ్యాసించే సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఉన్నరని ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నరని తక్షణమే ఇద్దరు అదనపు ఉపాధ్యాయులు నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ఆందోలన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ పి చిన్నస్వామి, అరకు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుమడా సైతోన్, అరకువేలి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోర్ర పోతురాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపరంగి వెంకట బాబు, శెట్టి రామచంద్రరావు, కిల్లో సుబ్బారావు, కిల్లో సైతౌన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా దిసరి లక్ష్మణరావు నియామకం:

అనంతగిరి మండలం అనంతగిరి గ్రామం బొడ్డచెట్టు కాలనికి చెందిన దిసరి లక్ష్మణరావు తండ్రి పండు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొంటున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గుర్తించి దీసరి లక్ష్మణరావు అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగం చైర్మన్ పాచి పెంట శాంతకుమారి ఆదేశాలలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టబడి కృషి చేయాలని నూతనంగా ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడుగా నియమితులైన అయినందుకు శుభాకాంక్షలు తెలియజేశారని అరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి జంపారంగి వెంకట బాబు తెలియ జేశారు.



## అరకులో పట్టభద్రుల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ పరిచయ కార్యక్రమం



డుంబ్రిగుడ (అరకులోయ), ఫిబ్రవరి 16, మనం న్యూస్: పట్టభద్రుల శాసనమండలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గురువారం అరకులో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరకు నియోజకవర్గానికి చెందిన పార్టీ క్యాడర్ అంతా ఈ కార్యక్రమంలో హాజరైంది. ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవి బాబు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, జిసిసి చైర్పర్సన్ శోభా స్వాతిరాణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, ఎస్టీ కమిషన్ సభ్యులు లిల్లీ సురేష్, అరకు జెడ్పిటిసి శెట్టి రోషిణి, హుకుంపేట జెడ్పిటిసి రేగం మత్స్య లింగం, అనంతగిరి ఎంపీపీ నీలవేణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి గంగాధర్ స్వామి, ఇంకా ఇతర ముఖ్య నాయకులంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పరిచయం చేయడం జరిగింది. సీతం రాజు గారి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పెదలంక బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



కలిదిండి, ఫిబ్రవరి 16, మనం న్యూస్: షిరిడిసాయిబాబాకు రకాల పుష్పాలతో, వివిధ రకాల పండ్ల రసాలతో సాయి నామ స్మరణ తో భక్తులుఅభిషేకాలు చేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం పెదలంక గ్రామంలో కొలువైయున్న షిరిడిసాయిబాబా మందిరంలో అధిక సంఖ్యలో సాయి భక్తులు పాల్గొని గురువారం బాబాను దర్శించుకున్నారు. పెదలంక గ్రామానికి చెందిన ముద్దం పరుశురామ్ ఆర్థిక సాయంతో ఉచిత అన్న సమారాధన నిర్వహించారు. 800 మంది సాయి భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మహా శివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



అమలాపురం, ఫిబ్రవరి 16, మనం న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అమలాపురం డిపో నుండి అమలాపురం దగ్గరలో ఉన్న శైవ క్షేత్రాలైన కుండలేశ్వరం, ముక్తేశ్వరం, కోటిపల్లి, క్షేత్రాలకు ప్రయాణికుల కొరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని అమలాపురం డిపో మేనేజర్ సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ ప్రత్యేక బస్సులు 18వ తేదీ శనివారం ఉదయం నాలుగు గంటల నుండి అందుబాటులో ఉంటాయని అన్నారు. శని త్రయోదశి పురస్కరించుకొని మందపల్లి శనీశ్వరుని ఆలయం దర్శించుకునే యాత్రికులకు అమలాపురం నుండి రావులపాలెం వరకు షటిల్ సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు కావున ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సులను వినియోగించుకోవాలని ఆయన కోరారు

## బైకును ఢీకొన్న లారీ.. ఒక వ్యక్తికి తీవ్రగాయాలు



కంచికచర్ల, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): స్థానిక లైబ్రరీ సెంటర్ వద్ద గురువారం ఎదురుగా వస్తున్న లారీ బైక్ ను ఢీకొనడంతో బైక్ పై వస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక అంబేద్కర్ కాలనీకు చెందిన బత్తుల జయరాజు అనే వ్యక్తి బైక్ పై కూరగాయల మార్కెట్ నుంచి అంబేద్కర్ కాలనీకి వెళ్లేందుకు వస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది ఈ సంఘటనలో జయరాజుకు తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రున్ని చికిత్స కోసం 108 అంబులెన్స్ వాహనంలో నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాలిసెట్-2023 ఆన్‌లైన్ నమోదు ప్రారంభం

## ఏప్రిల్ 30 తుది గడువు, మే 10న ప్రవేశ పరీక్ష
## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ



విజయవాడ టౌన్, ఫిబ్రవరి 16, మనం న్యూస్: రాష్ట్రంలోని వివిధ పాలిటెక్నిక్లలో ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి నిర్వహించబడే పాలిసెట్ 2023 దరఖాస్తుల ఆన్లైన్ ఫైలింగ్ ప్రక్రియను సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి ఛైర్పర్సన్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వివరాలతో కూడిన కరపత్రం ఆవిష్కరణ, ఆన్ లైన్ లో నమూనా దరఖాస్తు నింపటం ద్వారా నూతన విద్యా సంవత్సర పాలిటెక్నిక్ ఆడ్మిషన్ల ప్రక్రియకు నాంది పలికారు. పాలీసెట్-2023 దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ ఏప్రిల్ 30కాగా, పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా మే 10వతేదీన నిర్వహించనున్నామని ఈ సందర్భంగా నాగరాణి పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే ముందు అర్హత ప్రమాణాలు, సూచనలను జాగ్రత్తగా పరిశీలించాలని కమిషనర్ నొక్కిచెప్పారు. పరీక్ష ఆఫ్లైన్ మోడ్లో నిర్వహిస్తామని, పరీక్ష వ్యవధి 2 గంటలు కాగా, ప్రశ్నపత్రం మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటుందని చదలవాడ వివరించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్ తదితర విభాగాలలో డిప్లొమా కోర్సులలో ప్రవేశం పొందగలుగుతారన్నారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయిన వెంటనే అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్లలో ఆసక్తిగల విద్యార్థులకు ఉచిత పాలీసెట్ కోచింగ్ అందించబడుతుందని కమిషనర్ తెలిపారు. శుక్రవారం నుండి దీనికి సంబంధించిన మరింత సమాచారం, నవీకరణల కోసం, అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ (హెచ్ టి టి పి ఎస్. పాలీసెట్ ఏపి.నిక్. ఇన్) https ://polycetap.nic.inని సందర్శించవచ్చని నాగరాణి వివరించారు. మరిన్ని వివరాలకు సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్లలోని సహాయ కేంద్రాన్ని వ్యక్తిగతంగా సంప్రదించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యా శాఖ సంయుక్త సంచాలకులు పద్మారావు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి కార్యదర్శి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



గంగవరం ఏజెన్సీ ఫిబ్రవరి 16 మనం న్యూస్ : టేకుల వీధి ఆశ్రమ పాఠశాలలో గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎం అప్పలనాయుడు ను. యుటిఎఫ్ మండల శాఖ గురువారం సన్మానించింది. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కే రఘుబాబు దొర అధ్యక్షత వహించగాఅల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ కోశాధికారి కే కృష్ణ పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాలులతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి బాబురావు దొర, ఆశ్రం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజవరంలో పొలంబడి. మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్



గంగవరం ఏజెన్సీ ఫిబ్రవరి 16 మనం న్యూస్ : పెట్టుబడులను తగ్గించుకుంటూ నాణ్యమైన అధిక దిగుబడులను సాధించడం పొలంబడి ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి కే విశ్వనాథ్ అన్నారు.గురువారం రాజవరం గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 30 మంది రైతులను ఎంపిక చేసి వారి పంట పొలాల్లో ప్రయోగాలు చేయడం జరుగుతుందని ప్రతివారం వాటిని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. పొలంలో మిత్ర పురుగులు సంరక్షించడం, రైతులనుశాస్త్రవేత్తలుగా తయారు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన సిపి క్రాంతి రాణా టాటా



మైలవరం - ఫిబ్రవరి -16 ( మనం న్యూస్): మైలవరం మండలం వెల్వడం గ్రామంలో 18 నుండి 20 వరకు జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ... బాలకోటేశ్వరరావు స్వామి కమిటీ సభ్యులు... భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటుచేసిన ఏర్పాట్లను ఆయన దగ్గరుండి సమీక్షించారు.... ఈ కార్యక్రమంలో ఏసీపీ రమేష్, డిసిపి ప్రశాంతి, మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్ఐ రాంబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమ జంట వ్యవహారంలో ఎస్సై అత్యుత్సాహం




రెడ్డిగూడెం, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): అన్నేరావుపేట సీతారాం పురం గ్రామంలో ఓ ప్రేమ జంట వ్యవహారంలో యువకుడి అన్నను చితక్కొట్టి తల్లిని దుర్భాషలాడటంతో రెడ్డిగూడెం ఎస్ఐ ఆనంద్ కుమార్ పై మైలవరం కోర్టులో ప్రైవేటు కేసు వేయడం జరిగింది కోర్టులో విచారణ జరిగిన తర్వాత మెజిస్ట్రేట్ ఎస్సై పై 506,509,323,342 సెక్షన్ల పై కేసు నమోదు చేయాలని మైలవరం సర్కిల్ ఆఫీస్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వివరాల్లోకెళ్తే రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట పంచాయతీ సీతారాంపురం గ్రామంలో పృధ్వి ప్రత్యూష అనే మేజర్లు ప్రేమించుకుని రిజిస్టర్ ఆఫీసులో ప్రేమ వివాహం చేసుకున్నారు .ఈ విషయం తెలిసిన ప్రత్యూష తల్లిదండ్రులు రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది .ప్రత్యూష పృథ్వి ఎక్కడున్నారో తెలియకపోవడం తో అతని సోదరుడు మరియు అతని తల్లిదండ్రులను పిలిపించి తల్లిని వ్యక్తిగతంగా దుర్భాషలాడి సోదరుడు చితక్కొట్టడంతో మనస్థాపానికి చెందినటువంటి పృధ్వి సోదరుడు పృథ్వీ తో కలిసి తప్పు చేస్తే కేసు నమోదు చేయాలి అంతేకానీ కొట్టటం దుర్భాషలాడటం ఏంటని ఎస్ఐ తీరును వ్యతిరేకించి మైలవరం కోర్టులో ప్రైవేటు కేసు వేయడం జరిగింది. మైలవరం మెజిస్ట్రేట్ కేసు నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది.

## తిరుపతి, కాకినాడల్లో ఓలా ఎలక్ట్రిక్ ఎక్స్పీరియన్స్ సెంటర్లు ప్రారంభం

గాంధీనగర్, ఫిబ్రవరి 16, మనం న్యూస్: భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్, తిరుపతి, కాకినాడల్లో తన డీ2సీ అడుగుజాడలను విస్తరించనున్నట్లు ప్రకటించింది. తిరుపతి లోని ఎయిర్ బైపాస్ రోడ్ ఎస్టివి నగర్, కాకినాడ జవహర్ స్ట్రీట్లో రెండు కొత్త ఓలా ఎక్స్పీరియన్స్ సెంటర్లను సంస్థ ప్రారంభించింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఇటువంటి 200 ఎక్స్పీరియన్స్ సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. మార్చి 2023 నాటికి కంపెనీ తన ప్రస్తుత నెట్వర్క్ను 500 అవుట్లెట్లకు విస్తరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఎక్స్పీరియన్స్ సెంటర్లు అన్ని పోస్ట్ సేల్స్ కేర్, ఓలా స్కూటర్ల నిర్వహణ కోసం వన్ స్టాప్ డెస్టినేషన్లుగా రెండింటి పనితీరును అందిస్తాయి.

## నత్త నడకగా సాగుతున్న కేటీ రోడ్డు పనులు : తాతా సుబ్రమణ్యం



గాంధీనగర్, ఫిబ్రవరి 16 (మనం న్యూస్) : విజయవాడ నగరం లోని పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కేటీ రోడ్డు ను సిమెంట్ రోడ్లు గా ఆధునీకరిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ పనులు నత్తనడకగా సాగుతున్నాయని ఎన్నికల వ్యూహకర్త తాతా సుబ్రహ్మణ్యం విచారణ వ్యక్తం చేశారు. నిరంతరం రద్దీగా ఉండే ఈ ప్రాంతం రోడ్డు పనులు ఆలస్యంగా జరగడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులు స్థానిక విద్యా సంస్థల్లో చదువుకుంటుంటారని, వారు కళాశాల లకు రావడానికి నిరంతరం తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. ఈ తరుణంలో చిన్న చిన్న ప్రమాదాలు సైతం నిత్యం జరుగుతూనే ఉన్నాయని తెలియజేశారు. ఇదే విషయాన్ని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని చెప్పారు. అలానే ఈ విషయమై శాసనసభ్యులు మాట్లాడుతూ ఇది సిమెంట్ రోడ్డు ఎన్ని సంవత్సరాలైనా అవుతుంది భరించాలి అంటూ చాలా అవమానకరంగా మాట్లాడారని విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సిమెంట్ రోడ్డు పనులలో ఆలస్యం జరగటానికి ఇక్కడ కార్పొరేషన్ కాంట్రాక్టర్లు, డివిజన్ కార్పొరేటర్ల మరియు స్థానిక శాసనసభ్యుల నిర్లక్ష్యం చాలా ఎక్కువగా దర్శనమిస్తుందని దీనిపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలని తాతా సుబ్రమణ్యం కోరారు. గడపగడపకు కార్యక్రమంలో నాయకులను ప్రజలు నిలువరింప చేస్తున్నారని దీనిని గమనించాలని సూచించారు. అలానే రోడ్డు పనులు జరుగుతూ ఉండటం వల్ల రోడ్డు పక్కన వ్యాపారాలు చాలా దెబ్బతింటున్నాయని వ్యాపారస్తులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలానే దుకాణాల్లోని తినుబండారలు తదితర వస్తువులు దుమ్ము , ధూళి పడి పాడైపోతున్నాయని తాతా సుబ్రమణ్యం వెల్లడించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిర్మాణం లో ఉన్న ఈ సిమెంట్ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికగా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సభందిత అధికారులను పశ్చిమ నియోజకవర్గం ప్రజల తరుపున కోరుకుంటున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాల బాలాజీ సన్నిధిలో శ్రీనివాస్



మామిడికుదురు ఫిబ్రవరి 16 మనం న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ స్వామి వారిని విజయవాడ అర్ అండ్ బి డిపార్ట్మెంట్ నందు క్వాలిటీ కంట్రోల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించు చున్న ఆర్ శ్రీనివాస్ శ్రీ బాల బాలాజీ స్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు వారికి ఆలయం అర్చక స్వాములవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు . అప్పనపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి గెడ్డం మంగ లక్ష్మి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొమ్ముల సూరిబాబు గూటం శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదమలిచ్చి సత్కరించారని ఆలయ చైర్మన్ సిహెచ్ రామకృష్ణ ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి ఎం కే టి నాగ వరప్రసాద్ తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక



విజయవాడ ఫిబ్రవరి 16 (మనం న్యూస్ బ్యూరో) : ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక 'తాడేపల్లి పూజిత కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు ఈ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ జే.ఏ.సీ చైర్మన్ వి.ఎస్ దివాకర్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా వి.ఎస్. దివాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 26 జిల్లాల నుంచి సభ్యులు పాల్గొన్నారు అని ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జి.ధైర్యం (కడప), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్నూలుకు చెందిన కే. సత్యరాజు, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా శ్రీకాకుళం కి చెందిన వై. అప్పలరాజు, కోశాధికారిగా నెల్లూరుకి చెందిన జి.హజరత్, ఉపాధ్యక్షుడిగా గుంటూరు కి చెందిన పి. ప్రభాకర్ రావు, కార్యవర్గ సభ్యులుగా డి.బిన అప్పారావు, పి. అచ్చమ్మ ,డి.పేలేసు, పి.సుబ్బయ్య, బి. మినర, ఎన్నిక కాబడ్డారు వీరు ప్రమాణ స్వీకారం అనంతరం నూతన కార్యవర్గంతో వి.ఎస్. దివాకర్ ,కాకర్ల వెంకటరామిరెడ్డి వారి వారి సమస్యలను తెలుసుకొని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న మాట ప్రకారం నాలుగు వేల మంది వీ.ఆర్.ఏలకు వీ.ఆర్వోలుగా పదోన్నతి కల్పించిందని అలాగే వీఆర్వోలకి సీనియర్ సహా యకులుగా పదోన్నతో కల్పించిందని దానికి మేమంతా రుణపడి ఉంటామని అన్నారు. తదుపరి కార్యవర్గ సభ్యులు కార్యాచరణ పత్రంలో ముఖ్య సమస్యలు పరిష్కారం కై రాష్ట్ర ప్రభుత్వంతో సామరస్యం గా చర్చించి సాధించే దిశగా అందరూ ఏకతాటిపై నిలవాలని అన్నారు. ముఖ్యంగా 1. డి ఎ పెండింగ్లో ఉన్నవి మంజూరు చేయాలని 2. అర్హులైన వీఆర్ఏలకు వన్ టైం సెటిల్మెంట్ గా పదవున్నతి కల్పించే దిశగా మరియు ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్తో వేతనం పెంచాలి నామినేలకు ఉద్యోగం కల్పించాలి ఇటువంటి ముఖ్య సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి సాధించ దిశగా అడుగులు ముందుకు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## అడపా దుర్గకు అభినందనలు వెల్లువ
### కాట్రేనికోనలో ఘన స్వాగతం



కాట్రేనికోన ఫిబ్రవరి 16 మనం న్యూస్ ఎస్ వి బి సి సలహాదారుగా నియమితులై గురువారం స్వగ్రామం కాట్రేనికోన కు విచ్చేసిన అడపా నాగ దుర్గ కు కాట్రేనికోన లో ఘన స్వాగతం పలికారు వైసీపీ నాయకులు, బంధువులు స్నేహితులు బాణాసంచా కాల్చారు ముందుగా దేవాలయం లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక ఆకొండి వ్యాస మూర్తి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు, ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు విచ్చేసి దుర్గకు శుభాకాంక్షలు తెలియజేశారు. దుస్సాలు వా ల తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, వైసీపీ మండల కన్వీనర్ నల్లా నర్సింహమూర్తి, కాశి బాలముని కుమారి, పి చిట్టిబాబు, వైసిపి నాయకులు బంధుమిత్రులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు

## కాల్షియం లోప సమస్యను పరిష్కరించేందుకు కన్స్యూమర్ మార్కెట్లో ప్రవేశించిన టోరెంట్ ఫార్మా

గాంధీనగర్, ఫిబ్రవరి 16, మనం న్యూస్: భారతదేశంలో సుప్రసిద్ధ ఫార్మా బ్రాండ్లలో ఒకటైన టోరెంట్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఇటీవలనే తమ మొట్టమొదటి, 12 వారాల పాటు జరిగే సుదీర్ఘమైన ప్రచారాన్ని టీవీ, డిజిటల్ మీడియా కోసం విడుదల చేసింది. ఈ ప్రచారం, 'బీషెల్కాల్ స్ట్రాంగ్' ద్వారా ఈ ఫార్మా సంస్థ తమ బ్రాండ్ షెల్కాల్ 500 మార్కెట్ లీడర్గా వెలుగొందడం గురించి చెప్పడంతో పాటుగా డాక్టర్లు సూచించిన నెంబర్ వన్ కాల్షియం సప్లిమెంట్, ఓవర్ ద కౌంటర్ (ఓటీసీ) కాల్షియం సప్లిమెంట్గా మారడాన్ని వెల్లడిస్తుంది. ఈ ప్రచారం ద్వారా ఒకరి కాల్షియం అవసరాలను సైతం తీర్చుకోవాల్సిన ఆవశ్యకత పట్ల అవగాహన కల్పిస్తారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్



కాట్రేనికోన ఫిబ్రవరి 16 మనం న్యూస్ : కందికుప్ప సర్పంచ్ చల్లగళ్ళ వెంకటలక్ష్మి అప్పారావు. తల్లి ఇటీవల మరణించగా. వారి కుటుంబాన్ని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షులు ,ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గురువారం పరామర్శించారు మిలటరీ పేటలో యాక్సిడెంట్లో గాయపడ్డ మండల సోషల్ మీడియా కన్వీనర్. కాశి భరత్ ను . బొజ్జ వారి పేటలో పార్టీ నాయకుడు. బొజ్జ నాని తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి. జడ్పిటిసి నేల కిషోర్ కుమార్. మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్. కందుకూరు వీరేశలింగం ట్రస్ట్ చైర్మన్ కాశి బాల ముని కుమారి. సొసైటీ అధ్యక్షులు ఏడిద సుబ్బు. వడ్డీ శ్యాంప్రసాద్. మండల సచివాలయం కన్వీనర్ బొంతు అజయ్.. తదితరులు పాల్గొన్నారు.

# ఇదేమి ఖర్మ... మన రాష్ట్రానికి

## ప్రజలు ముందుకు వచ్చి సమస్యలు చెబితే వారిపై ఎదురుదాడి
## ఇంటి ముందు ఉన్న మెట్లను పగలగొట్టించిన వైన
## వాక్ స్వాతంత్రం లేని పాలన మాకొద్దంటున్న ప్రజలు



కంచికచర్ల ,ఫిబ్రవరి 16 (మనం న్యూస్): కంచికచర్ల పట్టణంలో గడపగడపకు - మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరుగుతున్న సమయంలో ఎమ్మెల్యేకు సమస్యలు చెప్పిన మహిళ ఇంటి ముందు మెట్లు పగలగొట్టించిన ఘనత నందిగామ వైఎస్ఆర్ సీపీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్రావుకి దక్కుతుందని శాసనసభ్యురాలు సౌమ్య తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మండల కేంద్రమైన కంచికచర్లలో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి 'కార్యక్రమాన్ని గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే సౌమ్య ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నారు. సందర్భంగా ఆమెకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. జగన్ పాలనలో ప్రజలకు వాక్ స్వాతంత్ర్యం కూడా లేకుండా పోయిందని, సమస్యలు చెబితే వేధిస్తున్నారని, కేసులు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే సౌమ్య తీవ్రంగా విమర్శించారు. కష్టం చెబితే ఎక్కడ కేసులు పెడతారోనని ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. కంచికచర్లలో మా సమస్యలపై స్పందించండి అంటూ ఒక మహిళ స్థానిక శాసనసభ్యుడికి తన బాధను చెబితే మరుసటరోజు ఆ మహిళ ఇంటిముందు మెట్లను కూలదోసిన వైనాన్నీ ఆ మహిళ కన్నీటితో మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.సామాన్యుడికి ఒక న్యాయం, వారి పార్టీ కార్యకర్తలకు ఒక న్యాయమా అని ఆమె ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా జరుగుతున్నాయని ఆమె వాపోయారు. ఇలాంటి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండటం మన కర్మ కాదా అని ఆమె ప్రశ్నించారు. కరెంట్ బిల్లులు కట్టాలంటే ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారని ఆమె చెప్పారు. ఈ నాలుగు సంవత్సరాల వైసీపి పాలనలో పేద,బడుగు, బలహీన మధ్యతరగతి, సామాన్య ప్రజానీకానికి న్యాయం కన్నా అన్యాయమే ఎక్కువగా జరిగిందన్నారు. ఏ నిత్య అవసర వస్తువులను కొనాలన్న మంట మండుతుందన్నారు.పెట్రోలు, డీజిల్, గ్యాస్ రేట్లు అమాంతం పెరిగిపోవడంతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు.రానున్నది వేసవికాలం కావున అధికారులు మంచినీటి సమస్యపై దృష్టి సారించి ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా అప్రమత్తం కావాలని ఆమె సూచించారు.నమ్మి ఓటేసినందుకు వైసిపి ప్రభుత్వం పన్నుల రూపంలో మా నడ్డి విరుస్తుందని ఇంటింటికి ఇదేమి ఖర్మ అని తిరుగుతుంటే ప్రజలు ఓటు వేసి తప్పు చేసామని చేసిన తప్పుని చెప్పుకుంటు వాపోతున్నారన్నారు.రాష్ట్ర ప్రజానీకం సైకిల్ కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారన్నారు.రాష్ట్రమంతటా ఒకటే మాట సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని నినదిస్తున్నారన్నారు. రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని దీన్ని సరి చేయాలంటే చంద్రబాబునాయుడు తప్ప వేరే మార్గం లేదని ఆమె పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పట్టం కట్టాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు కోగంటి బాబు, పార్టీ నేతలు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు సానుభూతిపరులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల్లో సరస్వతి..!

- తప్పని నీటి కష్టాలు - శుద్ధ జలం నిరూపయోగం
-ఎంఆర్సి చుట్టూ అపరిశుభ్రత - దుర్వాసనతో బేంబేలు -విష పురుగులతో భయం



ముదిగుబ్బ, ఫిబ్రవరి 16, మనం న్యూస్: విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా ఆచరణలో అమలుకావడం లేదు. నాడు-నేడు పథకం ఇక్కడ ఏమాత్రం ఉపయోగపడలేదు. ఉభయ అనంతపురం జిల్లాలోనే కాదు, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే అతి పెద్ద మండలంగా పేరు పొందింది. అయితే స్థానిక జెడ్పి బాలికోన్నత పాఠశాలలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇదే విషయం 'మనం' పరిశీలనలో బహిర్గతం అయ్యాయి. పాఠశాలలో సుమారు 500 మంది దాకా విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే వారికి సరిపడా ఉపయోగించే నీరు గాని, తాగు నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు ఏడాదికాలంగా ఆర్వో వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో అది కాస్త నిరుపయోగంగా మారింది. దీంతో తాగునీటి కోసం పిల్లలు, ఉపాధ్యాయులకు తిప్పలు తప్పడంలేదు. ప్రతి రోజు వాడుకునేందుకు నీరు, తాగేందుకు శుద్ధ జలం డబ్బులు పెట్టి కొనే దుస్థితి దాపురించిందని బాధితులు వాపోతున్నారు.

**అపరిశుభ్రతకు కేరాఫ్ ఎంఆర్సి:**

పాఠశాల ఆవరణంలోనే వున్న ఎంఆర్ సీ కార్యాలయం అపరిశుభ్రతకు కే రాఫ్ గా మారింది. స్థానిక జడ్పీ బాలిక ఉన్నత పాఠశాల పక్కనే అనుకొని వున్న ఎమ్మార్సీ కార్యాలయంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఎంఆర్సి భవనం చుట్టూ తీవ్ర అపరిశుభ్రత నెలకొంది. ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విషపురుగులకు నిలయంగా మారింది. విద్యార్థినిలు ఆటల కోసం వాష్ రూమ్ కోసం బయటికి వస్తుంటారు. పాములు ఇతర విషపురుగులు సంచరిస్తున్నాయని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయం చుట్టూ మల మూత్రాలు విసర్జనతో చుట్టూ అపరిశుభ్రత నెలకొని తీవ్ర దుర్వాసన వెదజల్లుతొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఉన్నత విద్యాధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికైనా పాఠశాలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఏకే చౌదరి నియామకం




బళ్లారి, ఫిబ్రవరి 16, మనం న్యూస్: దేశంలోనే అతిపెద్ద ట్రేడ్ యూనియన్ గా పేరుగాంచిన, ఐ ఎన్ టి యు సి( ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ) జాతీయ ఉపాధ్యక్షుడిగా, బళ్లారి నగరానికి చెందిన, ఏకే చౌదరి నియమితులయ్యారు. దాదాపు 60 లక్షలకు పైగా కార్మికుల సభ్యత్వం గల కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ లో పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు సభ్యులుగా ఉన్నారని, ఏకే చౌదరి తెలిపారు. గురువారం పత్రిక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏకే చౌదరి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు, దక్షిణ భారతదేశంలో ట్రేడ్ యూనియన్ లో కొత్త సభ్యత్వ నమోదుకు శ్రమిస్తానని తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి వివిధ సంఘ సేవ సంస్థల్లో పనిచేసినట్టు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తమ నాయకుడు సీఎం ఇబ్రహీం సాబ్. తో కలిసి పని చేశాను అన్నారు. విలేకరుల సమావేశంలో అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకుడు కల్లు కంబ, పంపాపతి మాట్లాడుతూ, రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మెజార్టీ సాధించి అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఆదరణను చూసి బిజెపి ఓర్చుకోలేకపోతుందన్నారు. రాష్ట్ర మంత్రి అశ్వర్థ నారాయణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నళిన కుమార్ కటిల్అమర్ స్థాయికి తగ్గ విధంగా మాట్లాడాలన్నారు.విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, విరుపాక్షప్ప, డాక్టర్ ధర్మారెడ్డి, అలివేలు సురేష్, తాయన్న, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలకు నిత్యావసర సరుకులు సరఫరా చేసే భాధ్యత డీలర్లదే

**జాయింట్ కలెక్టర్ జే శివ శ్రీనివాసు**

దుంబ్రిగుడ (పాడేరు), ఫిబ్రవరి 16, మనం న్యూస్: అంగన్వాడిలకు నిత్యావసర సరుకులు సరఫరా చేసే భాధ్యత డీలర్లదే నని జాయింట్ కలెక్టర్ జే శివ శ్రీనివాసు స్పష్టం చేసారు. గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఐ సి డి ఎస్, పౌర సరఫరాలు, జి సి సి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి రేషన్ షాప్ కు అక్కడ నుండి అంగన్వాడిలకు ఎం డి యు ల ద్వార సరఫరా చేయాలని అన్నారు. ఎం డి యు లు ఐ సి డి ఎస్ కు సరఫరా చేయకపోతే ఎం డి యు లను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. సరుకులు పంపిణి లో అలసత్వం ప్రదర్శిస్తే డీలర్ లను సస్పెండ్ చేస్తాం అన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ లో సరుకులు వ్యత్యాసం ఉంటె సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్తామన్నారు. సరుకులు రాగానే విఆర్ఓ లు అతన్టికేషన్ వేసి సరుకులు పంపిణీ చేయాలన్నారు. కొన్ని అంగన్వాడి కేంద్రాలకు నేటివరకు ఆయిల్ సరఫరా చేయలేదని, సిడిపిఓలు జేసి దృష్టికి తీసుకు వచ్చారు. జేసి స్పందిస్తూ ఆయిల్ పంపిణీ ఈ నెల 17వ తేదీ నాటికి పంపిణీ చేయాల్సిందేనని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి ఎన్ సూర్య లక్ష్మి, పౌరసరఫరాల డిఎస్ఓ ఆర్ శివ ప్రసాద్, డిఎం బి గణేష్ కుమార్, జిసిసి డిఎం కే పార్వతమ్మ, ఇతర మేనేజర్లు, సిడిపిఓలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ముమ్మిడివరం, ఫిబ్రవరి 16, మనం న్యూస్: ముమ్మిడివరం మండలంలోని ముమ్మిడివరం 33/11కేవీ సబ్ స్టేషన్ నందు మరమత్తులు మరియు11 ఫీడర్లు ట్రీ కటింగ్ నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ముమ్మిడివరం మండలం లో వున్న గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం రవి కుమార్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు .కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలచినదిగా అయన కోరారు.

# రుషివ్యాలీ తరహాలో తాటితోపు ప్రాథమిక పాఠశాల

- టీటీడీ విద్యాసంస్థల సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలి
- విద్యాసంస్థల సమీక్షలో జేఈవో సదా భార్గవి



తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 16, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తాటితోపులో ని టీటీడీ ప్రాథమిక పాఠశాలను రిషి వ్యాలీ పాఠశాల తరహాలో మోడల్ స్కూల్ గా తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలని జేఈవో శ్రీమతి సదా భార్గవి అధికారుల ఆదేశించారు. శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో గురువారం సాయంత్రం ఆమె టీటీడీ విద్యా సంస్థలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సదా భార్గవి మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు రుషివ్యాలి తరహాలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. వచ్చేఏడాది నుంచి తాటితోపు పాఠశాలలో రుషి వ్యాలి తరహా బోధన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఒకే తరహా సిలబస్, మోటివేషన్ తరగతులు, చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలకు అవసరమైన ఇంజినీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి పాఠశాలలో అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనే పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. సైకిళ్ళు, ఇతర వాహనాల పార్కింగ్ కోసం షెడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు జేఈవో సూచించారు. అవసరమైన పాఠశాల భవనాలకు పెయింటింగ్ వేయించాలని, తలుపులు, కిటికీలు, శుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు ఉండేలా, వాటిని శుభ్రంగా నిర్వహించేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో టీచర్లు సమావేశాలు నిర్వహించి, పిల్లల ప్రగతి గురించి వివరించాలన్నారు. పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు కొంతమందిని అడాప్ట్ చేసుకుని మంచి మార్కులు సాధించే విధంగా తయారు చేయాలన్నారు. టీటీడీ విద్యా సంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థి, ప్రస్తుత ఐఐటి విద్యార్థి గణితం, సైన్స్ లో మోటివేషన్ తరగతులు చెబుతున్నారని, మహర్షి సాగర్ తదితరులు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి తరగతులు అన్ని విద్యాసంస్థల్లో నిర్వహించాలని జేఈఓ సూచించారు. విద్యార్థులకు ఒత్తిడి లేని చదువులు చెప్పేలా విద్యా బోధన ఉండాలని సూచించారు. ప్రతి పాఠశాల కళాశాల 100 శాతం ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. టీటీడీ విద్యా సంస్థలన్నింటిలో సాఫ్ట్వేర్ అప్డేట్ చేయాలని, ప్రతి కళాశాల, పాఠశాలకు ప్రత్యేకంగా వెబ్సైట్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేయాలన్నారు. డిఈవో భాస్కర్ రెడ్డి, ఐటి జిఎం సందీప్ , ఈఈలు మనోహర్, వేణుగోపాల్ , అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ , విద్యుత్ విభాగం డిఈ సరస్వతి పాల్గొన్నారు.

# రోజుకో రూపాయి

- అందరికీ ఆదర్శమై, చదువుల తల్లికి నీరాజనమై...




పలమనేరు, ఫిబ్రవరి 16, మనం న్యూస్ : రోజుకో రూపాయి ఏమిటిది అనుకుంటున్నారా? అయితే చదవండి. పలమనేర్ టౌన్ , ఆర్యవైశ్య కమ్యూనిటీకి చెందిన కొంతమంది ఔత్సాహికులు ఒక వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసి, 200 మంది ఉన్న ఈ గ్రూపులో, ప్రతి గ్రూప్ మెంబర్ రోజుకు ఒక రూపాయి చొప్పున, ఆ విధంగా 365 రోజులకు 365 రూపాయలు జమ చేసి, ఆ వచ్చిన అమౌంట్ తో కమ్యూనిటీలో చదువులో ఉన్నతంగా రాణిస్తూ.... మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నిన్న సన్మానం చేయడం జరిగింది. గ్రూపు ఉద్దేశాలు చాలా మహోన్నతంగా ఉండడంతో, చాలామంది బయట ఊర్లవారు కూడా ఈ తరహా విధానాన్ని అనుసరించడానికి నడుం బిగించడం ఒక హర్షణీయ పరిణామమని, ఈ సందర్భంగా, సన్మాన సభలో వక్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రూపు రోజు వాట్స్అప్ మెసేజ్లు చూడ్డానికి కాదని, గ్రూప్ మెంబర్స్ అందరూ..... ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో, ఈ విధమైన ఫండ్ క్రియేషన్ చేయడం జరిగిందని, ఈ గ్రూపులో పదవులు ఎవరికి ఉండవని, అందరూ సమానమని, ప్రతి రూపాయి సమానమని, దీని ఉద్దేశమని, ఆ ప్రోగ్రాం పరిచయం చేసిన వారు తెలియజేశారు. ఈ వాట్స్అప్ గ్రూపు వాసవి ఆర్యవైశ్య 365 గ్రూపుగా ఉండి, సేవా దృక్పథం తో ముందుకెళుతుందని, ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు తెలియజేశారు. నిన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీలో డైటీషియన్ విభాగంలో యూనివర్సిటీ టాపర్గా నిలిచిన భాగీరధి సునీల్ కుమార్ కుమార్ బి. భవ్యశ్రీ కు మరియు ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 99% మార్కులు సాధించిన జి రమేష్ కుమార్తె జి వైష్ణవి కి సన్మానం చేయడం జరిగింది. అలాగే వైశ్య కమ్యూనిటీ లో, దైవ సేవా కార్యక్రమాలలో ఎన్నో ఏళ్ల నుంచి తన వంతు సహాయ సహకారాలు ముందు వరసన నిలబడి అందిస్తున్న, వై నరేంద్రబాబు గారికి కూడా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే హిందూ స్మశాన వాటికలో సేవలందిస్తున్న నలుగురికి వస్త్ర ప్రధానం చేయడం జరిగింది. ఇకపై కమ్యూనిటీలో 10వ తరగతి మొదలుకొని అది ఏ కోర్స్ అయినా 85% మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ తరహా సన్మానం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు365 గ్రూప్ మెంబర్లు, 365 రోజులు,365 రూ. దీని కాన్సెప్ట్ సేవా దృక్పథమని, చదువును ప్రోత్సహించడమే ఈ గ్రూపు ఉద్దేశమని, ఈ సందర్భంగాగ్రూప్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వాసవిఆర్యవైశ్య365గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# కుప్పంలో వెస్ట్ కార్యక్రమానికి విశేష స్పందన




కుప్పం, ఫిబ్రవరి 16, మనం న్యూస్ : కుప్పం పట్టణ ప్రాంతంలోని స్వచ్చంద సేవా సంస్థల్లో ఒకటైన కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేస్ట్ కార్యక్రమానికి విశేష స్పందన లభించడం ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుండడం ఈ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పాత ఎలక్ట్రానిక్ వస్తువులను తిరిగి రీసైక్లింగ్ పద్ధతిలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా వాడుకలోకి తెచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం ప్రాంతంలో ఉన్న కళాశాలలో , పాఠశాలల్లో 300 కేజీల పాత ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వారికి బుధవారం నాడు అందించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ తెలిపారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి బీసీఎన్ విద్యాసంస్థలు ఎంతగానో కృషి చేసిందని ముఖ్యంగా బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజు ,కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ వీరు ఇరువురు ఈ వేస్ట్ కార్యక్రమానిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి వద్ద నుండే కాకుండా తమ కళాశాలలో ఉన్నటువంటి పాత ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ కార్యక్రమానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజు మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎంతోమందికి చేయూతనిస్తుందని దాంతో పాటు ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న లయన్స్ క్లబ్ వారిని ఆయన అభినందించారు. ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమంలో తమ కళాశాల కూడా పాలుపంచుకోవడం తమ ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించడం ఆనందకరంగా ఉందంటూ ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న లయన్స్ క్లబ్ వారిని ఆయన అభినందిస్తూ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను చేయాలని వాటికి తమ విద్యా సంస్థలు, బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సత్తేంద్ర, కార్యదర్శి సోము,క్లబ్ డైరెక్టర్లు లెనిన్,శివ, మతిన్, కుప్పం సమాచారం సభ్యులు కలీం, పరమహంస స్కూల్ ప్రిన్సిపల్ డా. ఆజాద్ పలువురు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు 65వ నంబర్ జాతీయ రహదారిపై స్పీడ్ నియంత్రణ పోస్టులు ఏర్పాటు: సీఐ నాగేంద్ర కుమార్



కంచికచర్ల, ఫిబ్రవరి 16 (మనం న్యూస్): మండల పరిధిలోని పేరకలపాడు అడ్డరోడ్డు సమీపంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా స్పీడ్ నియంత్రణ పోస్టులను ఏర్పాటు చేసినట్లు నందిగామ రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ చెప్పారు. 65 వ నంబర్ జాతీయ రహదారిపై తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా స్పీడ్ నియంత్రణ పోస్టులను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పేరకలపాడు అడ్డరోడ్డు వద్ద 65 వ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున ఈ చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ని గెలిపించడమే మనందరి లక్ష్యం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



డుంబ్రిగుడ అరకులోయ), ఫిబ్రవరి 16, మనం న్యూస్: ఉత్తరాంధ్ర వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ని గెలిపించడమే మన అందరి లక్ష్యమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పిలుపునిచ్చారు. గురువారం అరకు నియోజకవర్గం పరిధిలోని ఆరు మండల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు నిర్వహణ కోరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చెయ్యాలని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన వైసీపీ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసే విధంగా కృషి చెయ్యాలని గిరిజనులంత వైసీపీ పార్టీ వైపే అని మరొక్కసారి నిరూపించుకుందమని కోరుతూ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కి అందరికీ పరిచయం చేసి అందరూ మన అభ్యర్థి గెలుపు కోసం కృషి చెయ్యాలని కొరారు.

ఈ కార్యక్రమంలో పెద్దలు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లీ సుభద్ర, అరకు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పైడితల్లి కొండబాబు, గిరిజన సహకార సంస్థ చైర్ పర్సన్ సోబా స్వాతి విశిష్ఠ అతిధులుగా పాల్గొనగా నియోజకవర్గం పరిధిలో గల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ నామినేట్ హోదాలో ఉన్నవారు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండల, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో గంగ జాతరను విజయవంతం చేద్దాం

-చాందిని బండ్లు ఏర్పాటుకు పోలీసులు పరిమిషన్ తీసుకోవాలి - సి.ఐ.వరప్రసాద్



లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 16, మనం న్యూస్: ఈ నెల 21, 22వ తేదీలలో జరగబోవు గంగమ్మ జాతరను సమిష్టి కృషితో విజయవంతం చేద్దాం అని సి.ఐ. వరప్రసాద్ పేర్కొన్నారు.గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ అవరణం లో గంగమ్మ జాతరకు సంబంధించి,ప్రజా ప్రతినిదులు ,సర్పంచ్ లు, విలేకర్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లికి మొక్కుబడి ఉన్నవారు చాందినీబంది ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ముందుగా పోలీసుల పరిమిషన్ తీసుకోవాలన్నారు. చాందిని బండ్లు ఎత్తు పది అడుగుల లోపే ఉండాలన్నారు.చాందిని బండ్లు ముందు అశ్లీల నృత్య ప్రదర్శనలు, రికార్డ్ డాన్సులు, మైకు సౌండ్ బాక్సులు పెట్టకూడద న్నారు. జాతరకు వచ్చే భక్తులు కుటుంబ సమేతంగా వారి వారి వాహనాలలో జాగ్రత్తగా జాతర చేరుకోవాలన్నారు. విద్యుత్తు వైర్లు, చాందిని బండ్లు తగలకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుతెలిపారు.జాతరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నా మని, దొంగతనాలు, మద్యం విక్రియాలు, జూదాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ఎక్కడికక్కడ చెక్పోస్టులను ఏర్పాటు చేశామని భక్తులు కూడా పోలీసు వారికి సహకరించాలన్నారు. విఐపి పాసుల ద్వారా అమ్మవారి దర్శనానికి వెళ్లేవారు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని ఈ విషయాన్ని గమనించాలని ఆయన అన్నారు. ఎస్సు వినోద్ కుమార్, సర్పంచులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దశదినకర్మకి హాజరై సంతాపం తెలిపిన టీడీపీ నేత చమర్తి జగన్ రాజు



రాజంపేట, ఫిబ్రవరి 16, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని రాజంపేట పట్టణంలో పర్యటించి రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు గారి తల్లిగారు దగ్గుబాటి రామలక్ష్మమ్మ ఇటీవల మరణించగా వారి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై స్వగృహం చిత్రపటానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతులు తెలియజేసిన ప్రముఖ విద్యావేత్త రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీ చమర్తి జగన్ రాజు గారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు,చీఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్, వీరబల్లి సీనియర్ నాయకులు రామకృష్ణంరాజు,యువ నాయకులు సూర్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు హిందూ స్మశాన వాటిక అసలు దాత ఎవరు?



హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 16 : కృష్ణాజిల్లా బాపులపాడు మండలం బాపులపాడు గ్రామపంచాయతీ హిందూ స్మశాన వాటిక దాతలు మరియు నిధుల వినియోగం విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలో పలు అంశాలపై చర్చలు నడుస్తున్న నేపథ్యంలో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి వారు హిందూ స్మశాన వాటికను పరిశీలించి బాపులపాడు గ్రామపంచాయతీ ఈ.ఓ ప్రసాద్ ను వారి కార్యాలయంలో కలిసి హిందూ స్మశాన వాటిక గ్రామపంచాయతీలో ఏ విధంగా ఏర్పడింది? స్థల దాతలు ఎవరు? స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు సేకరణ ఏ విధముగా జరుగుతుంది? అని వారితో చర్చలు జరిపి పలు అంశాలపై లిఖితపూర్వక వివరణ కోరడం జరిగింది. ఈ విషయంపై పంచాయితీ ఈవో ప్రసాద్ సానుకూలంగా స్పందించి అర్జీ గడువులోపు హిందూ స్మశాన వాటికపై పూర్తి విచారణ జరిపి లిఖితపూర్వక వివరణ ఇస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్ రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీం భాష బాపులపాడు మండల కన్వీనర్ కాలి కిరణ్ బాబు కార్యవర్గ సభ్యుడు నూకల శ్రీకాంత్ పాల్గొన్నారు.ఫోటో నెం : 16-22

## నేలదోనెలపాడు ఆర్ ఆర్ కాలనీ నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్న పోలవరం ప్రాజెక్టు కమిషనర్



గంగవరం ఏజెన్సీ ఫిబ్రవరి 16 మనం న్యూస్: పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులైన వారి కోసం నిర్మించిన నేలదోనలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల సమస్యలన పోలవరం ప్రాజెక్ట్ కమిషనర్ శ్రీధర్ గురువారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి వద్ద నుండి సమస్యల ను లికిత రూపంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ ఆదిత్య, సబ్ కలెక్టర్ బాన్సల్, ఆర్ అండ్ బి సూపర్నెంట్ ఇంజనీర్, గంగవరం తాసిల్దారు శ్రీమన్నారాయణ, దేవీపట్నం తహసిల్దార్రామకృష్ణ గంగవరంఆర్ఐజిలాని, వీఆర్వో సత్తిబాబు పాల్గొన్నారు.

# అండర్సన్ హిస్టరీ..
# 21 ఏళ్లుగా వికెట్ల వేటలో!



లండన్: జేమ్స్ అండర్సన్.. ఇంగ్లాండ్ క్రికెట్లోనే కాదు ప్రపంచ క్రికెట్లోనే చరిత్రలో నిలిచిపోయే పేసర్. వయసు పెరుగుతున్నా కొద్దీ ఇతడి పేస్లో పదును పెరుగుతుందే తప్ప తరగడం లేదు. తన బౌలింగ్‌తో ఇప్పటికే ఎన్నో పురస్కారాలు, మరెన్నో రికార్డులు ఖాతాలో వేసుకున్న జిమ్మీ.. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న డే అండ్ నైట్ టెస్టులో మరో రికార్డు సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు పడగొట్టిన అండర్సన్.. గడిచిన 21 ఏళ్లలో ఏడాదికి కనీసం ఒక వికెటైనా తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. 2002లో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన 40 ఏళ్ల ఆండర్సన్.. నాటి నుంచి ప్రతి ఏడాది కనీసం ఒక్క వికెట్ అయినా తీశాడు. ప్రస్తుత ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మూడో ర్యాంక్‌లో ఉన్న అండర్సన్ టెస్టు క్రికెట్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పటికే 178 టెస్టుల్లో 677 వికెట్లు తీసి ఓవరాల్ లీడింగ్ వికెట్ టేకర్ల జాబితాలో మూడో స్థానంలో ఉన్న ఆండర్సన్.. వన్డేల్లో ఇంగ్లాండ్ తరపున అత్యధిక వికెట్లు (194 వన్డేల్లో 269) పడగొట్టిన బౌలర్‌గా రికార్డుల్లో నిలిచాడు. అలాగే టెస్టుల్లో సచిన్ (200) తర్వాత అత్యధిక టెస్టులు ఆడిన క్రికెటర్‌గా, ఇంగ్లాండ్ తరపున అత్యధిక టెస్టులు ఆడిన క్రికెటర్‌గా, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 1000 వికెట్లు పడగొట్టిన 216వ బౌలర్‌గా, ఇంగ్లాండ్ తరపున ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా పలు రికార్డులు నెలకొల్పాడు.

**వన్డే తరహాలో..**

ఇకపోతే, న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. రాకెట్ వేగంతో పరుగులు సాధించింది. పేరుకు టెస్టు మ్యాచ్ అయినా వన్డే బ్యాటింగ్‌తో ఇంగ్లీష్ బ్యాటర్లు రెచ్చిపోయారు. మొదటి రోజు కేవలం 58.2 ఓవర్లే ఆడిన ఇంగ్లాండ్ 325/9 స్కోర్ వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. బెన్ డకెట్ (68 బంతుల్లో 84), హ్యారీ బ్రూక్ (81 బంతుల్లో 89) మెరుపు అర్ధశతకాలు సాధించి తృటిలో సెంచరీలు చేసే అవకాశాన్ని కోల్పోయారు. ఓలీ పోప్ (42), బెన్ ఫోక్స్ (38) కూడా బౌండరీలతో విరుచుకుపడి జట్టు వేగంగా పరుగులు సాధించడానికి దోహదపడ్డారు. కివీస్ బౌలర్లలో వాగ్నర్ 4, సౌథీ, కుగ్గెలెన్ చెరో 2, టిక్నర్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్.. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది. కాన్వే (17), వాగ్నర్ (4) క్రీజ్‌లో ఉన్నారు. లాథమ్ (1), విలియమ్సన్ (6), నికోలస్ (4) నిరాశపర్చారు. ఈ మ్యాచ్లో ఇంగ్లాండ్‌కు కావాల్సినంత సమయం ఉండి, చేతిలో వికెట్ ఉన్నప్పటికీ మొదటి రోజే తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

## వంద టెస్టులు ఆడతానని అనుకోలేదు..

### -డబ్ల్యూటీసీ ఫైనల్లో గెలవాలన్నదే నా డ్రీమ్ -ఛెతేశ్వర్ పుజారా



న్యూఢిల్లీ: టీమ్ఇండియా టెస్టు స్పెషలిస్టు, నయా వాల్ ఛెతేశ్వర్ పుజారా త్వరలో వంద టెస్టుల క్లబ్‌లో చేరనున్నాడు. ఫిబ్రవరి 17 నుంచి ఢిల్లీ వేదికగా ఆస్ట్రేలియాతో ప్రారంభం కానున్న రెండో టెస్టుతో తన కెరీర్‌లో వందో టెస్టుని ఆడనున్నాడు. తన కెరీర్ ప్రారంభదశం లో భారత్ తరపున వంద టెస్టు మ్యాచ్‌లు ఆడతానని ఎప్పుడూ అనుకోలేదని చెప్పాడు. ఈ సారి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ట్రోఫీని టీమ్ఇండియా సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. 'నేను క్రికెట్ ఆడటం మొదలుపెట్టి, ఆ తర్వాత నా టెస్ట్ అరంగేట్రం చేసినప్పుడు వంద టెస్టు మ్యాచ్లు ఆడతానని ఎప్పుడూ అనుకోలేదు. నేనెప్పుడూ వర్తమాన విషయాలపైనే దృష్టిపెడతాను. భవిష్యత్ గురించి ఆలోచించను. నేను వందో టెస్టు ఆడబోతున్నానని ఈ సిరీస్ ప్రారంభం అయ్యే ముందు గ్రహించాను. నేను సాధించాల్సింది చాలా ఉంది. ఇప్పటివరకైతే సంతృప్తికరంగా ఉన్నా. వందో టెస్టులో ఆడటం కోసం ఎంతో ఉత్సాహంగా ఉన్నా. మేం చాలా కీలకమైన సిరీస్ ఆడుతున్నాం. మేం ఈ మ్యాచ్ (రెండో టెస్టు)తో పాటు మరో టెస్టులో విజయం సాధించి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు అర్హత సాధిస్తామని ఆశిస్తున్నా. భారత్ తరపున డబ్ల్యూటీసీ ఫైనల్లో గెలవాలన్నది నా డ్రీమ్. కిందటిసారి (2021 లో) ఫైనల్లో ఓడిపోయాం. కానీ, ఈ సారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించి ఆ ట్రోఫీని సాధిస్తామని ఆశిస్తున్నా' అని పుజారా అన్నాడు. క్రికెటర్లకు కుటుంబసభ్యుల మద్దతు చాలా కీలకమని పేర్కొంటూ తన జీవితంలో మద్దతుగా నిలిచిన స్నేహితులు, కుటుం బసభ్యులు, కోచ్‌లకు పుజారా కృతజ్ఞతలు తెలిపాడు. 2010లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ తరపున టెస్టుల్లో అరంగే ట్రం చేసిన పుజారా ఇప్పటివరకు 99 మ్యాచ్ లు ఆడాడు. 44.16 సగటుతో 7,021 పరు గులు చేశాడు. డిఫెన్స్ ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లకు విసుగు పుట్టిస్తూ నయా వాల్‌గా గుర్తింపు పొందాడు. టెస్టుల్లో 19 సెంచరీలు, 3 డబుల్ సెంచరీలు, 34 అర్ధ సెంచరీలు బాదాడు.

## సెల్ఫీలు నిరాకరించినందుకు పృథ్వీ షాపై దాడి..

### 8 మందిపై కేసు నమోదు



ముంబయి: టీమ్ఇండియా యువ ఆటగాడు పృథ్వీ షా దాడికి గురైన సంఘటన వెలుగులోకి వచ్చింది. తన స్నేహితుడితో కలిసి బుధవారం (ఫిబ్రవరి 15న) ఓ హోటల్‌కు వెళ్లినప్పుడు ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ముంబయిలోని ఓషివారా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. తొలుత సెల్ఫీలను తిరస్కరించినందుకు దాడి చేసినట్లు భావించినప్పటికీ.. డబ్బు ఇవ్వకపోతే తప్పుడు కేసులు పెడతామని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పృథ్వీ షా స్నేహితుడు ఆశిశ్ సురేంద్ర పేర్కొన్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. సురేంద్రతో కలిసి పృథ్వీ షా శాంతాక్రూజ్‌లోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌కు వెళ్లాడు. నిందితులు సెల్ఫీ కోసం పృథ్వీ షా వద్దకు వచ్చారు. అయితే ఇద్దరితో మాత్రమే సెల్ఫీ దిగేందుకు షా ఆసక్తి చూపగా.. గ్రూప్‌లోని మిగతావారు కూడా వచ్చి సెల్ఫీ ఇవ్వాలన్నారు. తాను స్నేహితులతో కలిసి భోజనానికి వచ్చానని, ఇప్పుడు అందరితో సెల్ఫీ ఇవ్వడం కుదరదని పృథ్వీ షా వారికి సమాధానం ఇచ్చాడు. అప్పటికీ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడంతో షా స్నేహితుడు వెంటనే హోటల్ మేనేజర్‌ను పిలిచి ఫిర్యాదు చేశారు. హోటల్ నుంచి వెళ్లిపోవాలని నిందితులను మేనేజర్ అడగడంతో అదంతా మనసులో పెట్టుకొని.. హోటల్ నుంచి బయటకు వచ్చిన పృథ్వీ షా, అతడి స్నేహితుడి కారుపై బేస్‌బాల్ బ్యాట్లతో దాడికి పాల్పడ్డారు. బీఎండబ్ల్యూ కారు వెనుక, ముందర భాగంలోని కిటికీలు ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు.సంఘటన సమయంలో కారులోనే పృథ్వీ షా ఉన్నాడని.. అయితే దీనిని వివాదం చేయకూడదనే ఉద్దేశంతో అతడిని వేరే కారులో సురక్షితంగా ఇంటికి పంపించినట్లు సురేంద్ర తెలిపారు. అయితే ఓ మహిళ తన కారును వెంబడించి మరీ జోగేశ్వరి లోటస్ పెట్రోల్ పంప్ దగ్గర ఆపేసిందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసిందని, లేకపోతే తప్పుడు కేసులు పెడతామని బెదిరించారని వెల్లడించారు. ఫిర్యాదు అందుకొన్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. పృథ్వీ షాను సెల్ఫీలను అడిగిన వివరాలను హోటల్ సిబ్బంది నుంచి రాబట్టిన పోలీసులు నిందితుల్లో ఇద్దరిని గుర్తించారు. సనా అలియాస్ సప్నా గిల్, శోభిత్ ఠాకూర్ను అదుపులోకి తీసుకొన్నారు. ఎనిమిది మందిపై ఐపీసీ సెక్షన్స్ 143, 148, 149, 384, 437, 504, 506 కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## దీప్తి శర్మ, మునీబా సూపర్ రికార్డులు



న్యూఢిల్లీ: మహిళల టీ20 ప్రపంచకప్ (2023) రసవ త్తరం గా సాగుతోంది. దాయాది దేశా లైన భారత్, పాకిస్థాన్ ప్లేయర్లు రికార్డులు సృష్టించారు. ఒకరేమో బౌలింగ్‌లో కాగా.. మరొకరు బ్యాటింగ్‌లో అదర గొట్టడం విశేషం. ఇంతకీ ఆ ఇద్దరు ఎవరనేగా మీ డౌటు? టీమ్ ఇండియా క్రీడాకారిణి దీప్తి శర్మ, పాక్ బ్యాటర్ మునీబా అలీ.

**వంద వికెట్ల క్లబ్‌లో..**

టీమ్ఇండియా ఆల్రౌండర్ దీప్తి శర్మ భారత్ తరపున టీ20ల్లో వంద వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించింది. విండీస్‌పై మూడు వికెట్లు తీయడంతో ఈ ఘనతను అందుకొంది. దీంతో 89 మ్యాచుల్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయ బౌలర్‌గా రికార్డుకెక్కింది. అంతర్జాతీయంగా తొమ్మిదో బౌలర్ కావడం విశేషం. దీప్తి వెనుకనే పూనమ్ యాదవ్ (98 వికెట్లు) మాత్రమే ఉండగా.. రాధా యాదవ్ (67), రాజేశ్వరి గైక్వాడ్ (58), ఝులన్ గోస్వామి (56), ఏక్తే బిస్త్ (53) మాత్రమే 50 కంటే ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్లు. ఇక అంతర్జాతీయంగా విండీస్ క్రికెటర్ అనిసా మహమ్మద్ 117 మ్యాచుల్లో 125 వికెట్లతో అగ్రస్థానంలో ఉంది. నాలుగు మ్యాచుల్లో రెండు విజయాలతో భారత్ సెమీస్ వైపుగా దూసుకెళ్తోంది.

**పాక్ నుంచి ఏకైక బ్యాటర్..**

మహిళల టీ20 క్రికెట్లో ఇప్పటి వరకు 38 సెంచరీలు నమోదు కాగా.. అందులో పాక్ నుంచి ఒకే ఒక్క బ్యాటర్ మునీబా అలీ మాత్రమే ఉంది. తాజాగా ఐర్లాండ్ మీద తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో మునీబా అద్భుతమైన సెంచరీ సాధించింది. 66 బంతుల్లో శతకం నమోదు చేసిన మునీబా.. తొలి పాకిస్థాన్ క్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. తొలి అర్ధశతకం కోసం 40 బంతులను తీసుకొన్న మునీబా తర్వాత చెలరేగిపోయింది. గతంలో టీ20ల్లో మునీబా అత్యధిక వ్యక్తిగత స్కోరు 43 పరుగులే కావడం గమనార్హం. ఆడిన రెండు మ్యాచుల్లో విజయం, ఓటమితో కొనసాగుతున్న పాక్.. మిగతా రెండు మ్యాచుల్లోనూ విజయం సాధిస్తేనే సెమీస్ బెర్తుపై ఆశలు నిలుస్తాయి.

## బీసీసీఐని కాదని ఐసీసీ ఏం చేయలేదు

### పాక్ మాజీ కెప్టెన్ షాహిన్ అఫ్రిది



ఇస్లామాబాద్: ఆసియా కప్ 2023 వ్యవహారం కొలిక్కి వచ్చేందుకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది. ఫిబ్రవరి 4న ఆసియా క్రికెట్ కౌన్సిల్ భేటీ జరిగింది. ఏసీసీ అధ్యక్షుడు, బీసీసీఐ కార్యదర్శి జైషాతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ నజమ్ సేథీ సమావేశమైన విషయం తెలిసిందే. అయితే, మరోసారి మార్చిలో ఏసీసీ భేటీ తర్వాతనే ఆసియా కప్ నిర్వహణపై సందిగ్ధత తొలగనుంది. మరోవైపు ఈ టోర్నమెంట్ యూఏఈ వేదికగా జరిగే అవకాశాలు ఉన్నట్లు క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. పాక్‌లో నిర్వహిస్తే భారత్ ఆడేది లేదని మరోసారి జైషా స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో నజమ్ సేథీ కూడా భారత్ వేదికగా జరిగే ప్రపంచ కప్‌లో పాక్ ఆడటంపై తమ వైఖరిని ఘాటుగానే తెలియజేశాడని వార్తలు వచ్చాయి. తాజాగా పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కూడా ఆసియా కప్ నిర్వహణకు సంబంధించి పీసీబీ నిర్ణయం, అశ్విన్ వ్యాఖ్యలపై ఓ టీవీ ఛానెల్‌లో స్పందించాడు. ''ఎవరైనా సరే తమ కాళ్ల మీద పటిష్ఠంగా నిలబడలేకపోతే.. నిర్ణయాలను కూడా బలంగా తీసుకోవడం కష్టంగానే ఉంటుంది. ఇలాంటివారు చాలా అంశాలను పరిశీలించి నిర్ణయానికి రావాల్సి ఉంటుంది. అదే భారత్‌ను చూస్తే తమ వైఖరి గట్టిగా చెప్పడానికి కార ణాలు చాలా ఉన్నాయి. వారు ఆర్థికంగానూ, ఆటపరంగానూ బలంగా మారిపో యారు. లేకపోతే ఆ ధైర్యం వారికి రాదు. బీసీసీఐ చాలా స్ట్రాంగ్. అందుకే నిర్ణయా లను తీసుకోగల స్థాయిలో ఉంది. ఇక ఆసియా కప్ కోసం పాక్‌లో భారత్ పర్యటిస్తుందని నేను అనుకోవడం లేదు. భారత్‌లో జరిగే వన్డే ప్రపంచ కప్‌ను పాక్ బాయ్‌కాట్ చేస్తుందనే ఆలోచనా లేదు. అయితే, కచ్చితంగా మనం ఒక పాయింట్‌కు కట్టుబడి ఉండాలి. ఇలాంటి సమయంలోనే ఐసీసీ పాత్ర చాలా కీలకం. వారే ముందుకొచ్చి సమస్యను పరిష్కరించాలి. కానీ, బీసీసీఐ ఎదుట ఐసీసీ కూడా ఏమి చేయలేదనేదినా భావన. ఇక వ్యక్తిగ తంగా పాక్ వన్డే ప్రపంచకప్‌లో ఆడాలనేది నా ఉద్దేశం. ఇలాంటి నిర్ణయాలన్నీ ఉన్నతస్థాయిలోనే జరగాల్సి ఉంది. ఇక మన బోర్డు ఆర్థిక పరిస్థితిని బట్టి ప్రణాళికలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోకూడదు'' అని అఫ్రిది వ్యాఖ్యానించాడు.

## ఆసీస్ ప్లేయర్లు జాగ్రత్త..

### కుంబ్లే పది వికెట్ల ప్రదర్శన చేసిందక్కడే: అజయ్ జడేజా



న్యూఢిల్లీ: బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ – ఆసీస్ జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా ప్రారం భం కానుంది. తొలి టెస్టులో ఘన విజయం సాధించిన టీమ్ఇండియా అదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు ఘోర పరాభవంతో సిరీస్‌ను ప్రారంభించిన ఆసీస్ కూడా ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. కానీ, ఢిల్లీ వేదికపై భారత్‌ను అడ్డుకోవడం ఆసీస్‌కు ఆషామాషీ వ్యవహారం కాదని మాజీ క్రికెటర్ అజయ్ జడేజా వ్యాఖ్యానించాడు. ఢిల్లీ మైదానంలోనే స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే పది వికెట్ల ప్రదర్శన చేశాడని, ఆసీస్ గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన అంశమని పేర్కొన్నాడు. భారత స్పిన్నర్లు అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ బౌలింగ్‌లో జాగ్రత్తగా ఆడాలని ఆసీస్‌కు సూచించాడు.''ఢిల్లీ పిచ్‌లో బౌన్స్ తక్కువగా ఉంటుంది. కాస్త పచ్చిక ఉంచితే మాత్రం బ్యాటింగ్‌కు అనుకూలంగా మారే అవకాశం ఉంది. పాక్‌పై అనిల్ కుంబ్లే పది వికెట్లు తీసి చరిత్ర సృష్టించింది ఈ మైదానంలోనే. ఆసీస్ అప్రమత్తంగా ఉండాల్సిందే. ప్రస్తుతం పిచ్‌ను సిద్ధం చేసే పనిలో సిబ్బంది నిమగ్నమై ఉన్నారు. కాబట్టి, ఇవాళే పిచ్ ఎలా ఉందనేది తెలిసిపోతుంది. ఇక భారత్ గత టెస్టులో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగాలి'' అని అజయ్ జడేజా తెలిపాడు.స్పిన్‌కు అనుకూలంగా మారిన నాగ్‌పూర్ పిచ్‌పై భారత్ బ్యాటర్లు ఆకట్టుకోగా.. ఆసీస్ ఆటగాళ్లు మాత్రం చేతులెత్తేశారు. దీంతో రెండో టెస్టులో మార్పులు చేసే అవకాశం లేకపోలేదు. మిచెల్ స్టార్క్ ఫిట్‌నెస్ సాధించడంతో తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ట్రావిస్ హెడ్‌కు జట్టులో స్థానం కల్పించాలనే డిమాండ్లూ వస్తున్నాయి. ''తొలి టెస్టులో విఫలమైనా డేవిడ్ అతడి స్థానానికి ప్రమాదమేమీ లేదు. ఆసీస్‌కు మంచి ఆరంభం కావాలి'' అని జడేజా పేర్కొన్నాడు.

## ఈ సౌత్ ఫిల్మ్ కోసం సౌత్ ఆఫ్రికన్ మ్యూజిక్ కంపోజర్!



మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ గత కొంతకాలంగా సరైన హిట్ ను సాధించలేక పోయారు. ఇటీవల ఆయన నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఇప్పుడు స్టార్ హీరో, బరోజ్ గార్డియన్ ఆఫ్ డి గామాస్ ట్రెజర్ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. దక్షిణాఫ్రికా సంగీత స్వరకర్త మార్క్ కిలియన్ ఇప్పుడు ఈ చిత్రం కోసం బోర్డులోకి వచ్చారు. ఇదే విషయాన్ని మోహన్లాల్ తన సోషల్ ప్రొఫైల్లో వెల్లడించారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు సంబంధించి యూనిట్కి మార్క్ కిలియన్ సహాయం చేయనున్నారు. ఇది ఫాంటసీ చిత్రం, అదే పేరుతో ఉన్న నవల ఆధారంగా తెరకెక్కనుంది. ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని ప్రీంబావూర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మాయ, తుహిన్ మీనన్, గురు సోమసుందరం, సీజర్ లోరెంటే రాటన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.


## సార్ టీమ్‌కి నితిన్ బెస్ట్ విషెస్!




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం సార్. తమిళంలో వాతి పేరిట రిలీజ్ కానుంది. ఈ చిత్రం ను నేడు వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం కి టాలీవుడ్ హీరో నితిన్ సోషల్ మీడియా ద్వారా బెస్ట్ విషెస్ తెలిపారు. నేటి నుండి సార్ సినిమా థియేటర్ల లో. ఈ చిత్రం గురించి, ఇప్పటికే చాలా గొప్ప విషయాలు విన్నాను. వెంకీ అట్లూరి గారికి కంగ్రాట్స్, అంతేకాక ధనుష్ కి గ్రాండ్ వెల్ కమ్ అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాక నిర్మాత వంశీ కి, చిత్ర యూనిట్ కి బెస్ట్ విషెస్ అంటూ చెప్పుకొచ్చారు. ఈ చిత్రం లో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటించగా,జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

మనం సినిమా

## బాక్సాఫీస్ వద్ద సమంతతో ఢీకొట్టనున్న యంగ్ హీరో?




కార్తికేయ2తో బ్లాక్బస్టర్ విజయాన్ని సాధించిన తర్వాత, నిఖిల్ 18 పేజెస్ చిత్రం తో ప్రేక్షకులను అలరించాడు. ఇప్పుడు, ప్రామిసింగ్ హీరో నిఖిల్ తదుపరి పాన్ ఇండియన్ చిత్రం స్పై లో కనిపించనున్నారు. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకత్వం వహించిన ఈ భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ మరోసారి వార్తల్లో నిలిచింది. తాజా సంచలనం ఏమిటంటే, నిఖిల్ యొక్క స్పై ఏప్రిల్ 14, 2023న థియేటర్ల లో విడుదలకి ఫిక్స్ అయ్యింది. ఇటీవల, సమంత యొక్క పౌరాణిక నాటకం శాకుంతలం కూడా అదే తేదీన విడుదల చేయడానికి ధృవీకరించబడింది. అయితే, విడుదల తేదీపై మేకర్స్ ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందించారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళంలో విడుదల ఈ స్పై మూవీ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

## రావణాసుర ప్యార్ లోన పాగల్ సాంగ్ ప్రోమో రిలీజ్!




మాస్ మహారాజా రవితేజ హీరోగా డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రావణాసుర. ఈ చిత్రం లో యంగ్ హీరో సుశాంత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఏప్రిల్ 7, 2023 న థియేటర్ల లో విడుదల చేయనున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు విడుదలై ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం నుండి ప్యార్ లోన పాగల్ సాంగ్ కి సంబంధించిన ప్రోమో ను చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. ఈ ప్రోమో ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇంట్రెస్టింగ్ గా ఉన్న ఈ ప్రోమో కి సంబంధించిన పూర్తి పాట ఫిబ్రవరి 18 న విడుదల కానుంది. అను ఇమ్మాన్యుయేల్, ఫరియా అబ్దుల్లా, మేఘా ఆకాష్ లేడీ లీడ్ రోల్స్ లో నటించిన ఈ చిత్రానికి హర్ష వర్ధన్ రామేశ్వర్ మరియు భీమ్స్ సిసిరోలియో లు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 'ప్రాజెక్ట్ – కే' రిలీజ్‌పై ఇంట్రస్టింగ్ బజ్




టాలీవుడ్ స్టార్ హీరోల్లో ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఒకింత వేగంగా సినిమాలు ఎంచుకుంటూ దూసుకెళ్తున్నారు. ఇప్పటికే ఆయన నటించిన మైథలాజికల్ మూవీ ఆదిపురుష్ జూన్ లో రిలీజ్ కి రెడీ అవుతుండగా దాని అంతరం ప్రశాంత్ నీల్ తో చేస్తున్న భారీ మాస్ యాక్షన్ మూవీ సలార్ సెప్టెంబర్ చివర్లో ఆడియన్స్ ముందుకి రానుంది. ఇక వీటితో పాటు మారుతీ తో ఒక మూవీ అలానే నాగ అశ్విన్ తో ప్రాజెక్ట్ కె సినిమాలు కూడా చేస్తున్నారు ప్రభాస్. అయితే విషయం ఏమిటంటే, ప్రభాస్ నటిస్తున్న ప్రాజెక్ట్ కె మూవీ పై అందరిలో విపరీతమైన అంచనాలు ఉన్నాయి. భారీ సైన్స్ ఫిక్షన్ జానర్ లో రూపొందుతున్న ఈ మూవీ వైజయంతి మూవీస్ బ్యానర్ పై అత్యంత భారీ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతుండడమే దీనికి కారణం. ఇక ఈ మూవీకి సంబంధించి ప్రస్తుతం ఒక ఇంట్రస్టింగ్ న్యూస్ ప్రచారం అవుతోంది. అదేమిటంటే, రానున్న శివరాత్రి తరువాత ఈ మూవీ యొక్క రిలీజ్ డేట్ ని యూనిట్ పక్కాగా అనౌన్స్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అలానే ఈ మూవీని రెండు భాగాలుగా తీస్తారా అనే దానిపై కూడా యూనిట్ క్లారిటీ ఇవ్వనుందట. ఇక ఈ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతి లేదా సమ్మర్ కు రిలీజ్ అయ్యే అవకాశం ఉందట. మొత్తంగా ప్రాజక్ట్ కె మూవీ రిలీజ్ కి సంబంధించి పక్కాగా క్లారిటీ రావాలి అంటే మరికొద్దిరోజుల వరకు ఆగాల్సిందే.

## మరోసారి చరణ్ సినిమాకి అదే ఇబ్బంది?



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన కెరీర్ లో 15వ సినిమాని అయితే మావెరిక్ దర్శకుడు శంకర్ తో ప్లాన్ చేసి నటిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే దీని తర్వాత అయితే చరణ్ 16వ సినిమాగా మొదట టాలెంటెడ్ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తో ఓ భారీ పాన్ ఇండియా సినిమా ప్లాన్ చేసాడు కానీ అది అనూహ్యంగా ఆగిపోయింది. దీనితో శంకర్ సినిమా తర్వాత ఇమీడియెట్ ప్రాజెక్ట్ గా బుచ్చిబాబు తో సినిమా లైన్ లోకి వచ్చింది. మరి గౌతమ్ ని రీప్లేస్ చేస్తూ చరణ్ మరియు యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో కన్నడ దర్శకుడు నర్తన్ తో అయితే సినిమాని లాక్ చేశారు. మరి ఈ సినిమా కూడా ఫిక్స్ అయ్యినట్టే అని టాక్ వచ్చింది. కానీ మళ్ళీ అప్పుడు గౌతమ్ కి ఏదైతే అయ్యిందో ఈ సినిమాకి అలాగే అయ్యిన ట్టుగా తెలు స్తుంది. సినిమా స్క్రిప్ట్ ఫైనల్ నరేషన్ విషయంలో చరణ్ సహా మేకర్స్ అంత పాజిటివ్‌గా లేరని అందుకే మళ్ళీ కథ మొదటికి వచ్చినట్టుగా టాక్. దీనితో నర్తన్ మళ్ళీ స్క్రిప్ట్ ని బెటర్ చేస్తున్నారని తెలుస్తుంది. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.